విశాలాంధ్ర — దిన పత్రిక
చందా వివరాలు — 16 పైసలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-88	రు. 5-20
3 నెలలకు	14-60	15-60
6 నెలలకు	29-20	31-20
సంవత్సరమునకు	58-40	62-40

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No: 75301 ★★★ Regd No: H/V1/47

విశాలాంధ్ర

సంపుటి 23 సంచిక 329 | విజయవాడ 27-2-74 బుధవారం | 4 పేజీలు 16 పైసలు

గుణము — పాడుపు
లక్షలాదులు సుపయోగించు
పాదరసము పాకెట్టు — తీపు ఉమ్మ
సంజీవగూడు పండ్రపొడి
సమస్తమైన ఆయుర్వేద ఔషధములు
అతిమంత్రిక — నరముల బలవృద్ధి టానిక్
ఓజోలా — ఆరోగ్యమును వృద్ధిపరచును
బొంగామలకు తైలము

యు.పి., ఒరిస్సాలలో ఆఖరు దఫా పోలింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

ఉత్తరప్రదేశ్, ఒరిస్సాలలో 246 నియోజకవర్గాలలో ఈరోజు ఆఖరిదఫా పోలింగ్ జరిగింది.

ఉత్తరప్రదేశ్‌లో కొన్నిచోట్ల చురుకుగా, కొన్నిచోట్ల ఒకమోస్తరుగా పోలింగ్ జరిగింది. మధ్యాహ్నానికి అందిన వార్తలను బట్టి 40 శాతం ఓట్లు పోలయ్యాయి.

ఒరిస్సాలో మధ్యాహ్నానికి 25 శాతం ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు.

యు. పి. లో

ఉత్తర ప్రదేశ్‌లో ఈ రోజు తుది దఫా పోలింగ్ జరిగింది.

47 జిల్లాలలోని 194 నియోజక వర్గాలలో పోలింగ్ ఉదయం 8 గంటలకు ప్రారంభం అయింది.

మొత్తం 27282 బూతులు ఏర్పాటు చేశారు. 2.28 కోట్ల మంది ఓటర్లు వున్నారు.

1903 మంది అభ్యర్థులు రంగంలో వున్నారు. వారిలో మాజీ ముఖ్యమంత్రి వి. కె. డి. నారాయణ తివారీ, సింగ్, ఆహార మంత్రి శ్రీ రాజేంద్రకుమార్ జాన్‌పాయ్ ప్రభృతులున్నారు.

వివిధ రాజకీయపార్టీలు ఏర్పాటుచేసిన ఎన్నికల శిబిరాలవద్ద ఉదయం 9 గంటలకు సత్కువమంది ఓటర్లులేరు.

యస్. యస్ పి. నాయకుడు అనంత రామ్ జైస్వాల్ పోటీచేస్తున్న పడాబ్‌గంజ్ నియోజకవర్గంలో పోలింగ్ చురుకుగా ప్రారంభం అయింది. మొదటి గంట పోలింగ్‌లో మహిళలు ఎవరూలేరు.

మొదట పోలింగ్ మందకొడిగా ప్రారంభమైంది. పది గంటలకు ఓటర్లు దారులు దీరడం ప్రారంభించారు.

ముఖ్యమంత్రిచే ఓటు

ముఖ్యమంత్రి శ్రీ బహుగుణ అల్లాహాబాద్‌లో ఉదయం ఓటు చేశారు.

అల్లాహాబాద్ దక్షిణ నియోజక వర్గంలో పోలింగ్ చురుగ్గా జరిగింది. ఇక్కడ త్రివేణి హుడుమి అభ్యర్థిగా మాజీ మేయరు శ్రీ సత్యప్రకాష్ మాలవీయ పోటీ చేస్తున్నారు.

ప్రస్తుత కానపుర శాసనసభకు జనసంఘ్ అభ్యర్థి శ్రీ రామ్‌గోపాల్, కాంగ్రెస్ అభ్యర్థిగా శంభు దాస్ అగర్వాల్ పోటీచేస్తున్నారు.

వారణాసి జిల్లాలో చురుగ్గా పోలింగ్

వారణాసిజిల్లా బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం, డీజల్ లోకో మోటివ్‌వర్క్స్ ప్రాంతంలో చురుగ్గా పోలింగ్ జరిగింది. ఇవి వారణాసి కంటోన్‌మెంట్ నియోజక వర్గంలో వున్నాయి.

ఒరిస్సా లో

భువనేశ్వర్, ఫిబ్రవరి 26

ఒరిస్సాలో 52 నియోజక వర్గాలలో ఈరోజు పోలింగ్ జరిగింది.

ఈరోజు రంగంలో 255 మంది అభ్యర్థులున్నారు. 41 లక్షలమంది ఓటర్లువున్నారు.

మాజీముఖ్యులు బిజూ పట్నాయక్, ఆర్. యన్. సింగ్‌దేవ్, మరో ముగ్గురు మాజీమంత్రులు, రద్దు చేయబడిన శాసనసభకు తెలిసిన 31 మంది సభ్యులు, ముగ్గురు

(మిగతా 3 వ పేజీలో)

"పోలింగ్ చాలా ప్రశాంతంగానే జరిగిందండి. కానీ ఓట్లెయ్యడానికి ఏమీలా రాలేదు."

లోక్‌సభలో 30 నిముషాల పేరు గంద్రగోళం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

లోక్‌సభలో ఈ సాయంత్రం దాదాపు 30 నిముషాలపేరు గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

రాష్ట్రపతి ప్రసంగంపై ఉభయ సభలలో జరిగే సందర్భంలో ఎన్. ఎస్ పి నాయకులు శ్రీ మధులిమాయే గుజరాత్ పరిస్థితిపై తాము తీసుకున్న రాజ్యాంగ పరమైన అంశాలకు వివరణ ఇచ్చేంతవరకు చర్చను నిలుపు చేయాలని నినదించడం చేశారు.

శ్రీ లిమాయే అధ్యక్షురాలు త్రోసి పుచ్చుతూ ఉభయ కొనసాగాలని డిప్యూటీ స్పీకరు శ్రీ జి. జి స్వెల్ రూలింగ్ ఇచ్చారు.

రోజున నిర్మాణ సమయం తరువాత సమావేశం తిరిగి ప్రారంభమైనప్పుడు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శంకర్‌దయాళ్‌సింగ్ ప్రసంగాన్ని కొనసాగించమని డిప్యూటి స్పీకర్ కోరిన వెంటనే, శ్రీ మధులిమాయే లేచి గుజరాత్ పరిస్థితిపై మాట్లాడం ప్రారంభించారు.

అప్పుడు కాంగ్రెసు సభ్యులు కేకలు వేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

డిప్యూటి స్పీకర్, శ్రీ లిమాయేను ప్రసంగాన్ని నిలుపుచేయమని కోరినప్పటికి, శ్రీ లిమాయే ప్రసంగాన్ని కొనసాగించడం జరిగింది.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ సింగ్ పెద్దగా అరుస్తూ నిరసన వ్యక్తం చేయడంతో, శ్రీ లిమాయే కూడా డిప్యూటి స్పీకర్ కుర్చీ దగ్గరకు వెళ్ళి కోపంగా అరిచారు.

శ్రీ సింగ్ కూడా నుండు బెంచీలోకి వచ్చి పెద్దగా మాట్లాడం ప్రారంభించేవరకి గందరగోళం మరింత ఎక్కువైంది. దీనితో కొంతమంది ప్రతిపక్ష సభ్యులు మరింత పెద్దగా కేకలు పెట్టడం ప్రారంభించడంతో శ్రీ లిమాయే నిస్సహాయుడై తన బల్లవద్దకు వెళ్ళి, బల్లను తరవడం ప్రారంభించారు.

ఈ విధంగా 30 నిమిషాలు గంద్రగోళ పరిస్థితి ఏర్పడింది.

ఆ తరువాత డిప్యూటి స్పీకరు శ్రీ సింగ్ ప్రసంగం పూర్తి అయిన తరువాత శ్రీ లిమాయే పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తి సభ్యులని తెలియచేశారు.

శ్రీ సింగ్ ప్రసంగాన్ని కొనసాగించారు.

శ్రీ లిమాయే లేవనెత్తిన పాయింట్ ఆఫ్ ఆర్డరును డిప్యూటి స్పీకరు ఆ తరువాత త్రోసిపుచ్చారు.

స్వరణ్‌సింగ్‌తో నయీమ్ చర్చలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 2

అఫ్ఘనిస్థాన్ అధ్యక్షులు దాహూద్ ప్రత్యేక దూత మొహమ్మద్ నయీమ్ ఫిబ్రవరి 24 న విదేశాంగ శాఖ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌తో రెండవ దఫా చర్చలు జరిపారు.

కొంతసేపు వారిద్దరూ సహాయకులు లేకుండా చర్చలు జరిపారు. తరువాత సహాయకులు చర్చలలో పాల్గొన్నారు

నయీమ్ కాబూల్‌కు బయలుదేరేముందు శ్రీ స్వరణ్‌సింగ్‌తో ఫిబ్రవరి 28 న మరో దఫా చర్చలు జరపవచ్చునని తెలుస్తున్నది.

మణిపూర్

మొత్తం సీట్లు:	60
ప్రకటించిన ఫలితాలు	17
కాంగ్రెసు	7
కమ్యూనిస్టు	3
మణిపూర్ పీపుల్స్‌పార్టీ	3
మణిపూర్ హిల్ యూనియన్	2
నిండి కేటు	
మార్క్సిస్టుపార్టీ	
సోషలిస్టు	1
ఇండి పెండెంట్లు	1

పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు

పుదుచ్చేరి, ఫిబ్రవరి 26

పుదుచ్చేరి శాసనసభ ఎన్నికల్లో నిలాలాలకు యీ క్రింది విధంగా వున్నాయి:

ప్రకటించినఫలితాలు: 15

పార్టీలు	పోటీచేసిన స్థానాలు	గెలిచిన స్థానాలు
అన్నాడి.ఎం.కె.	21	6
కమ్యూనిస్టుపార్టీ	7	1
కాంగ్రెస్	14	4
నిండికేట్	16	2
డి. యం. కె.	28	—
మార్క్సిస్టుపార్టీ	5	1
ఇండిపెండెంట్లు	—	1

ధరల పెరుగుదలకు ప్రభుత్వానిదే బాధ్యత

రాజ్యసభలో నిశిత విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

ద్రవ్యోల్బణ రోరణిని అదుపులో పెట్టడంలో వైఫల్యతకు, నిత్యవినియోగపరి వరకుల ధరల పెరుగుదల కొనసాగుతుండటం పట్ల నేటి రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వాన్ని విశికంగా విమర్శించారు.

ప్రభుత్వంపై విమర్శకు అర్థికమంత్రి శ్రీ వై. బి. చవన్ సమాధానమిస్తూ నిత్యజీవితావసర వరకులకొరత, అదికంగా ద్రవ్య సరఫరా, విత్తాలు ధరల పెరుగుదలకు కారణాలని అన్నారు.

ధరల పెరుగుదలకు తన్నుకు అర్థిక విధానాలు కారణమని సభ్యులు చేసిన వాదన వాస్తవంకాదని ఆయన చెప్పారు.

వేరుకవక్కాయలు, వస్త్రాలు, నంత దారక విషయంలో ఉత్పత్తి బాగా ఉన్నప్పటికి, ఆ వరకుల ధరలు తగ్గకపోయిన దృష్ట్యా దేశఆర్థిక వ్యవస్థలోకి అవ్యక్తి ప్రవేశించిందా అని శ్రీ యస్. జి. గోరె ప్రశ్నించారు.

ప్రభుత్వ విధానాలలో లోపమేమీ లేదు, విధానాలలో ప్రతిదీ తన్నుకువిధానంగా ఉన్నదని ఒక గుడ్డివిర్ణ యాపికి ఎవరైనా రాకూడదని శ్రీ చవన్ సమాధానమిచ్చారు.

ప్రభుత్వ విధానాలు ఆశించిన ఫలితాలను ఇవ్వకపోయినప్పటికి దీర్ఘకాలంలో ఆశించిన ఫలితాలు వచ్చి తీరుతాయని శ్రీ పీతాంబర్ దాస్‌కు శ్రీ చవన్ సమాధానమిచ్చారు.

ద్రవ్యోల్బణ రోరణికి గుత్తవరసం తోడ్పడుతున్నదనే విషయాన్ని ఆయన అంగీకరించారు.

నమ్మలేగపేరను అరికట్టడానికి నమ్మకం కట్టాలను క్రమబద్ధం చేయడానికి ప్రయత్నం ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు.

ఉత్పత్తిని పెంచడం, ఆశించిన ఫలితాలను సాధించే విధంగా ఉత్పత్తికి అవసరమైన అర్థిక వర్గీకరణ గైకొనడంద్వారా గిరాకీ, సరఫరాలమధ్యవున్న తేడాను తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు.

సరఫరా పరిస్థితి క్లిష్టంగాఉన్న సమయంలోనే, 1973 లో ద్రవ్య సరఫరా 15.3 శాతం పెరిగినందున అర్థిక వ్యవస్థలో గిరాకీ పెరుగుతూ ఉందని ఆయన అన్నారు.

ధరలను తగ్గించడానికి కొత్త బడ్జెట్‌లో ప్రభుత్వం యేమైనా చర్యలు తీసుకొనదన్నదా అనే విషయాన్ని శ్రీ చవన్ నుంచి రాబట్టడానికి సభ్యులు ప్రయత్నించినప్పటికి ప్రయోజనం లేకపోయింది.

ఇకనూతన మార్గమే. దానిపైనుండునా కానేమి అభిప్రాయం వ్యక్తం చేయవలసిన అని శ్రీ చవన్ చెప్పారు.

ఇస్లామిక్ మహాసభలో వెల్లడైన సామ్రాజ్యవాద వ్యతిరేక వైఖరి

సోవియట్ యూనియన్ హర్షం

మాస్కో, ఫిబ్రవరి 25

లాహోరులో జరిగిన ఇస్లామిక్ దేశాల మహాసభ వ్యక్తంచేసిన సామ్రాజ్యవాద వ్యతిరేక వైఖరిపట్ల నేడు సోవియట్ యూనియన్ హర్షం వ్యక్తం చేసింది.

ఇస్లామిక్ దేశాల మహాసభపై సామ్రాజ్యవాద అనుకూల వర్గాలు దీనికలతెచ్చే విమర్శలను ఉద్దేశించి ప్రయత్నించినప్పటికీ కాశ్మీరు సమస్యను సంబంధించినసమస్యలలోకి లాగబడడానికి వ్యతిరేకించడానికి నిరాకరించడంద్వారా ఆ మహాసభ ఎంతో రాజకీయపైదృష్ట్యాన్ని ప్రదర్శించిందని టాస్ వార్తాసంస్థ వ్యాఖ్యానించింది.

ఇస్లామిక్ దేశాల మహాసభలో ఇస్లాం పాత్రను గురించి కాకుండా, వర్తమానదేశాలు ఎదుర్కొంటున్న నిర్దిష్టమైన రాజకీయ, అర్థిక సమస్యలపై కేంద్రీకరించడం ఆ మహాసభ ప్రత్యేకత అని టాస్ తెలిపింది.

సమస్యలను సక్రమంగా పరిష్కరించవలసిందిగా ఇస్లామిక్ దేశాలు మధ్య ఐక్యత కోసం కృషి చేయాలని, మహాసభ విజయవంతమైనదనే ఆశిస్తూ అనిపిస్తుంది అని టాస్ తెలిపింది.

నాగాలాండ్ కొత్త మంత్రివర్గం

కోహిమా; ఫిబ్రవరి 26

నాగాలాండ్‌లో శ్రీ విశోర్ నాయకత్వాన 16 మంది సభ్యులుగల యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ మంత్రివర్గం నేడు రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేసింది.

రాష్ట్ర గవర్నర్ శ్రీ యల్. పి. సింగ్ మంత్రులచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి యు. డి. యఫ్. అధ్యక్షురాలు శ్రీమతి రాణుషైతా హాజరయ్యారు.

మంత్రివర్గంలో అనుగుణ కాని నెట్ మంత్రులు, ఏడుగురు స్టేట్‌మంత్రులు, ఇద్దరు డిప్యూటి మంత్రులు వున్నారు.

మణిపూర్ ఎన్నికల ఫలితాలు

17 స్థానాలకు పదింట కమ్యూనిస్టు-కాంగ్రెసు సంఘటన విజయం

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మేఘచంద్ర ఎన్నిక

ఇంఫాల, ఫిబ్రవరి 26

మణిపూర్ శాసనసభ ఎన్నికలలో ప్రకటించిన 17 స్థానాల్లో కమ్యూనిస్టు, కాంగ్రెసు సంఘటన అభ్యర్థులు పదిసీట్ల లో విజయం సాధించారు.

పీపుల్స్‌పార్టీకి 3 స్థానాలు వచ్చాయి. మణిపూర్ హిల్స్‌యూనియన్‌కు 2 స్థానాలు వచ్చాయి.

ఒక ఇండిపెండెంట్, ఒక సోషలిస్టు అభ్యర్థి గెలుపొందారు.

మణిపూర్ శాసనసభకు జరిగిన ఎన్నిక లలో అంద్రక్‌పాంనియోజకవర్గంలోకమ్యూనిస్టుఅభ్యర్థి శ్రీ మైథాంహీరాసింగ్ విజయం పొందారు.

ఈ నియోజకవర్గంలో 5గురు అభ్యర్థులు పోటీ చేశారు.

మణిపూర్ రాష్ట్రకమ్యూనిస్టు సమితికార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు, ప్రస్తుత శాసనసభ్యులు శ్రీమేఘచంద్ర సింగ్‌తౌబాల్ నియోజకవర్గం నుండి, మణిపూర్ పీపుల్స్ పార్టీ అధ్యక్షుడు శ్రీ జాగేశ్వర సింగ్‌పై విజయాన్ని పొందారు.

తంగేమబంద్ నియోజకవర్గంనుండి మణిపూర్ పీపుల్స్‌పార్టీ అభ్యర్థి శ్రీ యుం గౌరామణిసింగ్ ముకోక్‌లాన్ పోటీలో ఎన్నికయ్యారు.

జిరిబామ్ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నిష్కామ్ నిలయ్ ఎన్నికయ్యారు. ఇక్కడ మొత్తం ఏడుగురు అభ్యర్థులు పోటీ వున్నారు

మేఘచంద్ర

కాంగ్రెస్ గెలుపు

ఎంఫాల్ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కిషింగ్ 1276 ఓట్ల మెజారిటితో గెలుపొందారు.

మణిపూర్ హిల్ యూనియన్ గెలుపు

చింగాయ్ నియోజకవర్గం నుండి మణిపూర్ హిల్ యూనియన్ అభ్యర్థి శ్రీ సోమి అవిందాయ్ 1013 ఓట్ల మెజారిటితో గెలుపొందారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయారు.

సోషలిస్టుపార్టీ గెలుపు

జిరై నియోజకవర్గంనుండి సోషలిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ భరత కుమారశర్మ మాజీ డిప్యూటి స్పీకర్ శ్రీ ఎ. యస్. సింగ్‌పై 877 ఓట్ల మెజారిటితో గెలుపొందారు.

కాంగ్రెస్ గెలుపు

వైఖుల్ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పోంకోకింగ్ తన సమీప ఇండిపెండెంట్ అభ్యర్థిపై 379 ఓట్ల మెజారిటితో గెలుపొందారు.

కాంగ్రెస్ గెలుపు

కేశామతాంగ్ నియోజకవర్గంనుండి జి.యస్.టి యు పి నాయకులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రదాన కార్యదర్శి శ్రీ ఆర్ కె. రణ్‌బీర్‌సింగ్ ఎన్నికయ్యారు.

యం. పి. పి. అభ్యర్థి

తంగ్మాబాంద్ నియోజకవర్గంనుండి మణిపూర్ పీపుల్స్‌పార్టీ అభ్యర్థి శ్రీ గురుమణి మణిపింగ్ ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

జిరిదాయ్ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికయ్యారు. ఈ నియోజక వర్గంలో మొత్తం ఎనుగురు పోటీ చేశారు.

ఇండిపెండెంట్ అభ్యర్థి

హీరాగాంగ్ నియోజక వర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ యస్. కాపాసింగ్ తన సమీప యం పి. పి. అభ్యర్థిపై గెలుపొందారు. ఈ నియోజక వర్గంలో మొత్తం ఆరుగురు పోటీలో వున్నారు.

యం.పి.పి. అభ్యర్థి ఎన్నిక

సాగోల్‌బంద్ నియోజకవర్గం నుండి మణిపూర్ పీపుల్స్‌పార్టీ, అభ్యర్థి శ్రీ పాంథౌంబీ సింగ్ ఎన్నికయ్యారు. ఈ నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ టి. సీరాసింగ్‌తో సహా మొత్తం ఆరుగురు పోటీలో వున్నారు.

ఓట్ల లెక్కింపు

కోయంబత్తూరు, పుదుచ్చేరి లోకసభ నియోజకవర్గాలలో

కోయంబత్తూరు, ఫిబ్రవరి 26

కోయంబత్తూరు లోకసభ నియోజక వర్గంలో రాత్రి ఏడు గంటలకు అందిన వార్తలనుబట్టి నిండికేటు అభ్యర్థి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిపై 519 ఓట్ల మెజారిటితో వున్నారు.

పుదుచ్చేరి

పుదుచ్చేరి నియోజకవర్గంలో సాయంత్రం 7 గంటలకు అందిన వార్తలను బట్టి కాంగ్రెస్ అభ్యర్థి అన్నా డి. యం కె. అభ్యర్థిపై ఆధిక్యతతో వున్నారు.

కుంతిలో

బీహార్‌లోని కుంతి లోకసభ నియోజక వర్గం నుండి జరిగిన ఉప ఎన్నికలలో ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. సాయంత్రం 6 గంటలకు అందిన వార్తలను బట్టి జార్ఖండ్ అభ్యర్థి జనసంఘ్ అభ్యర్థిపై 3 వేల ఓట్లు మెజారిటీలో వున్నారు.

కచార్

అస్సాంలోని కచార్ లోకసభ నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిమార్క్సిస్టుపార్టీ అభ్యర్థిపై 3800 ఓట్ల మెజారిటిలోవున్నారు.

మండ్రెం ఉపఎన్నికలలో యం. జి. పి. గెలుపు

వనాజి, ఫిబ్రవరి 26

గోవా శాసనసభకు మండ్రెం శాసనసభ నియోజకవర్గంనుండి పాంతపార్టీ మహారాష్ట్రవాది గోమంతకవాది పార్టీ అభ్యర్థి శ్రీ డి. జలాస్ ఎన్నికయ్యారు.

రామ్‌పూర్‌కాల్పుల్లో ఒకరి మృతి

రామ్‌పూర్, ఫిబ్రవరి 26

రామ్‌పూర్‌నగర నియోజకవర్గంలోని ఒక పోలింగ్ కేంద్రంవద్ద రాజకీయపార్టీకి చెందిన కార్యకర్తలు, ఇండిపెండెంటు అభ్యర్థి మద్దతుదారులపై నేడు కాల్పులు జరపగా ఒక వ్యక్తి మరణించాడు. అయిదుగురు గాయపడ్డారు

గాయపడినవారిలో ఇద్దరిపరిస్థితి ప్రమాదకరంగా వుంది.

ఈ సందర్భంగా ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు.

భారత్ విజయం

నాగపూర్, ఫిబ్రవరి 26

భారత్ పోలెండ్‌ల మధ్య యిక్కడ యవ్వంతేడియంలో జరిగిన వాల్లీబాల్ పోటీలో భారత జట్టు పోలెండ్ జట్టుపై 5-0 స్కోరుతో విజయాన్ని సాధించింది.

పుదుచ్చేరిలో 15 సీట్ల ఫలితాలు

ఒక్క స్థానంకూడా గెలుపొందని డి.ఎం.కె.

పుదుచ్చేరి, ఫిబ్రవరి 26

పుదుచ్చేరి శాసనసభకు జరిగిన ఎన్నికల్లో ఇంతవరకు 15 స్థానాలవిలాలు ప్రకటించబడ్డాయి. కమ్యూనిస్టుపార్టీ 1, ఎ. డి. ఎం. కె. 6, నిండికేట్‌రెండు గెలుచుకున్నాయి. కాంగ్రెస్‌మూడు స్థానాలు గెలుచుకున్నది.

శాసనసభ మొత్తంస్థానాలు 30. ఇప్పటి కందిన వివరాలు యివి:

శ్రీ తంగవేల్ విజయం

దాహూర్ నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ తంగవేల్ విజయం సాధించారు.

ఈ నియోజకవర్గంలో గతంలో డి. యం. కె. అభ్యర్థి గెలిచాడు.

మొత్తం ఓట్లు :	8,399
పోలైన ఓట్లు ,	7,444
శ్రీ ఆర్. తంగవేల్ (కమ్యూ):	2,727
శ్రీ పి. ఉత్తిరవేల్ (ఇండి):	2,211
శ్రీ ఎస్. నారాయణస్వామి (నిండి):	1.538
శ్రీ కె. కృష్ణస్వామి (డి.యం.కె.):	558

కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

ఎంబలామె నియోజక వర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మురుగేశన్ తన సమీప డి. యం. కె. అభ్యర్థిపై విజయాన్ని సాధించారు.

మొత్తం ఓట్లు	7978
పోలైన ఓట్లు	6989
మురుగేశన్ (కాం)	3140
కనలోకనాదన్ (డి. యం. కె.)	1994
పెరుమాళ్ (కమ్యూనిస్టుపార్టీ)	1529
చెల్లని ఓట్లు	326

అన్నా డి. యం. కె అభ్యర్థి

ముత్యాలపేట నియోజకవర్గం నుండి అన్నా డి. యం. కె. అభ్యర్థి శ్రీ వళరి రాజ ఎన్నికయ్యారు.

ఓట్లవివరాలు.

మొత్తం ఓట్లు	12 281
పోలైన ఓట్లు	10,037
జి. వళరిరాజా (ఎ.డి.ఎం.కె)	4,315
యం. తంగ ప్రకాశం (నిండికేటు)	3,842
కె ముదులయాన్ (డి. యం కె.)	1,678
చెల్లని ఓట్లు	252

శ్రీ రెడియార్ ఎన్నిక

మెట్టపాళెం నియోజక వర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎ. వెంకట సుబ్బిరెడ్డియార్ ఎన్నికయ్యారు.

మొత్తం ఓట్లు	8031
పోలైన ఓట్లు	7437
ఎ. వెంకటసుబ్బ రెడ్డియార్ (కాం)	4072
యస్. వెంకట చలపతి (అన్నా డి. యం. కె)	2586
యస్. రామమూర్తి (డి ఎం.కె)	647
చెల్లని ఓట్లు	170

కాస్కాడె

కాస్కాడె నియోజకవర్గంలో అన్నా డి. యం. కె అభ్యర్థి శ్రీ దొరై ముదుస్వామిపై నిండికేటు అభ్యర్థి శ్రీ పి. అన్నారి దొరై స్వామి 400 ఓట్ల అధిక్యతతో గెలుపొందారు.

ముత్యాలపేట

ముత్యాలపేట నియోజకవర్గంలో అన్నా డి. యం. కె. అభ్యర్థి శ్రీ జి. వళరి రాజా 400 ఓట్ల మెజారిటితో విజయం పొందారు.

నిండికేటు అభ్యర్థి శ్రీ యం. తంగ ప్రకాశంపై ఆయన గెలుపొందారు.

అన్నా డి. యం. కె. విజయం

ఉజుక్కర్తై నియోజకవర్గం నుండి అన్నా డి. యం. కె. అభ్యర్థి శ్రీ కె. వేణుగోపాల్ గెలిచినట్లు ప్రకటించారు

ఓట్లవివరాలు:

మొత్తం ఓట్లు	8974
పోలైన ఓట్లు	7824
కె వేణుగోపాల్ (అన్నా.డి ఎం కె)	2982
యస్. ముత్తు (డి. యం. కె)	2278
పి. రామచంద్రన్ (కాం)	1784
లూథర్‌తియ్యర్ (ఇం)	516
చెల్లని ఓట్లు	284

షణ్ముగం ఓటమి

రద్దు అయిన పుదుచ్చేరి శాసనసభలోని కాంగ్రెసు ఎక్స నాయకులు శ్రీ పి. షణ్ముగం అన్నా డి. యం. కె. అభ్యర్థి చేతిలో 218 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

ఓట్లవివరాలు:

మొత్తం ఓట్లు	12107
పోలైన ఓట్లు	9784
కె. గాంధి అన్నా డి.యం.కె.)	3964
పి. షణ్ముగం (కాం)	3646
యస్. యస్. మణి (డి.యం.కె.)	1981
చెల్లని ఓట్లు	173

అన్నా డి. ఎం. కె. విజయం

కొట్టేర్ నియోజకవర్గం నుండి అన్నా డి. యం. కె అభ్యర్థి శ్రీ పి. సుబ్బయ్య ఎన్నికయ్యారు.

ఓట్ల వివరాలు:

మొత్తం ఓట్లు	9061
పోలైన ఓట్లు	8170
పి సుబ్బయ్య (అన్నాడి యం. కె)	3639
యస్. జయలింగం (నిండికేట్)	2446
ఆర్. తిరువణి (డి. యం. కె.)	1543
చెల్లని ఓట్లు	286

రద్దయిన అసెంబ్లీ స్పీకర్ ఓటమి

రాజ్‌భవన్ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి దనవంతరాజ్ డి. యం. కె. అభ్యర్థి, రద్దయిన అసెంబ్లీ స్పీకర్ శ్రీ యం యస్. శివరాజ్‌ను ఓడించారు.

మాహెలో మార్క్సిస్టు గెలుపు

మాహె నియోజకవర్గం నుండి మార్క్సిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ కె రాతవన్ ఎన్నికయ్యారు.

కాంగ్రెసు గెలుపు

మాహే ప్రాంతంలోని వల్లూరు నియోజక వర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వి. యస్. పురుషోత్తమన్ ఎన్నికయ్యారు.

యానాంలో ఇండిపెండెంట్ అభ్యర్థి

యానాం నియోజకవర్గం నుండి ఇండిపెండెంటు అభ్యర్థి రద్దుఅవ శాసనసభ డిప్యూటి స్పీకర్ శ్రీ కామిశెట్టి ఎన్నికయ్యారు.

నిండికేట్ గెలుపు

మొదలియార్ పేట నియోజకవర్గంనుండి నిండికేటు అభ్యర్థి గెలిచారు కమ్యూనిస్టు పార్టీ నుండి నిండికేటు ఈ సీటును గెలుచుకున్నది.

విద్యార్థులచే దేవకాంత నానావతి దిష్టిబొమ్మ దగ్ధం

జునాగఢ్, ఫిబ్రవరి 26

శాసనసభను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ న్యాయశాఖ మంత్రి శ్రీ దేవకాంత నానావతి దిష్టిబొమ్మను నేడు విద్యార్థులు తగులబెట్టారు.

జవహర్లాల్ కాలేజి ఆవరణలో విద్యార్థులు దిష్టిబొమ్మను నిప్పుపెట్టారు.

అక్కడను వెళ్ళిన అగ్నిమాపక దళం వారిపై విద్యార్థులు రాళ్లు విసిరారు.

40 మంది విద్యార్థులను పోలీసులుఅరెస్టు చేశారు.

నేడుజునాగఢ్‌లో బంద్ పాటించబడింది.

విశాలాంధ్ర

1974 ఫిబ్రవరి 27 బుధవారం

లాహోరు ప్రకటన

ఇస్లామిక్ దేశాల మహాసభ తర్వాత వెలువడిన ప్రకటనలో పశ్చిమాసియా సమస్యపై అందులో పాల్గొన్న దేశాలన్నీ ఏకీభావం వ్యక్తం చేశాయి. అలాగే నూనె సంక్షోభం, ఆంక్షల విధింపువల్ల నూనె ఉత్పత్తి చేయని వర్ధమాన దేశాలు-అందులో ఇస్లాం దేశాలు చాలా ఉన్నాయి- ప్రత్యేకించి ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితి కూడా చర్చల సందర్భంగా ప్రముఖంగా ప్రస్తావన కొచ్చింది. ఈ విషయంలో మహాసభ నిర్ణయం, దాని వివరిస్తూ అధ్యక్షులు సాదత్, ప్రధాని భుట్టో చేసిన ప్రకటనలు స్థూలంగా వర్ధమాన దేశాల ఐక్యత సామ్రాజ్యవాద వ్యతిరేక సంఘీభావాన్ని దృష్టిలో పురుచుకొన్నట్లు స్పష్టమవుతుంది.

గతంలో రాబాత్‌లో జరిగిన ఇస్లాం దేశాల మహాసభ చర్చల్లో మతపరమైన విశ్వాసాలపై కేంద్రీకరణ అధికంగా ఉన్నది. అది కొంత వెనకపట్టుపట్టి వర్ధమాన దేశాలుగా ఇస్లాం దేశాలు వివిధ రంగాల్లో ఎదుర్కొంటున్న నిర్దిష్ట రాజకీయ ఆర్థిక సమస్యలపైనే చర్చలు కేంద్రీకరించబడటం కూడా గమనార్హం. పశ్చిమాసియాలో గత సంవత్సరం తిరిగి ఇజ్రాయిల్ దురాక్రమణవల్ల ఏర్పడిన తాజాపరిస్థితి ఒక కారణమైనా సాదత్, ముజిబుర్ రహమాన్, బౌమిదిన్ ప్రభృతులు నిర్ణయాత్మకమైన పాత్ర వహించడం కూడా మరొక ముఖ్యమైన కారణం అనడం నిర్వివాదాంశం. ఈసభలో పాల్గొంటున్న దేశాల మధ్య ఒకవైపు, వీటికి యితర దేశాల మధ్య మరొకవైపు ద్వైపాక్షిక స్వభావంగల, అపరిష్కృతంగా వున్న సమస్యలు చర్చల్లోకి రాకుండా జాగ్రత్తవహించి వర్ధమాన దేశాలమధ్య వుండే విభేదాలు, వివాదాల ప్రభావం ఈ మహాసభపై పడకుండా నివారించగలగడం కూడా అంతే గమనార్హం.

ఇజ్రాయిల్ దురాక్రమణకు గురైన అరబ్ ప్రాంతాల విముక్తిపై మహాసభ తీర్మానాలు, ప్రకటనలు ఇంతవరకు ఆయా దేశాలు విడివిడిగానూ, సమష్టిగానూ అనుసరిస్తున్న విధానాల పునరుద్ఘాటనలే. నూనె ఉత్పత్తి చేయని వర్ధమాన దేశాల ప్రయోజనాల విషయంలో కూడా వివరాల్లో కొంత తేడాలున్నప్పటికీ మొత్తంమీద వాటి విషయంలో నూనె ఉత్పత్తి ఎగుమతి చేసే అరబ్ దేశాలు భిన్నమైన వైఖరి అవలంబించవలసివుంటుందనిసూత్రప్రాయంగా నైనా స్థూలంగా అంగీకారానికి రావడం, ఈ సందర్భంగా సాదత్ ప్రభృతుల ప్రకటనలు ఆశావహంగా వున్నాయి. ఆ మేరకు లాహోరు మహాసభ నిర్ణయాలు చర్చలు ప్రయోజనకరంగా వున్నాయనే పరిగణించవచ్చు.

అభివృద్ధి పనులకు 125 కోట్ల కేంద్ర సాయం

74-75 సంవత్సరంలో లభించగలదని శ్రీ దశరథ రామిరెడ్డి వెల్లడి

నెల్లూరు, ఫిబ్రవరి 25

ఐదవ పంచవర్ష ప్రణాళికకు మొదటి సంవత్సరం 1974-75 లో కేంద్రప్రభుత్వం రు. 125 కోట్లు సహాయం అందించగలదని, ఇందులో 10 శాతం మొత్తాన్ని రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికోసం అదనపు పెట్టుబడి అందుబాటులోకి తీసుకువస్తుందని కోస్తా ఆంధ్ర ప్రాంత ప్రణాళిక అభివృద్ధిసంఘ అధ్యక్షులు శ్రీ దేవరా దశరథరామిరెడ్డి నిన్న ఇక్కడ తెలియచేశారు.

నెల్లూరుజిల్లా పరిషత్ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విషయం తెలిపారు.

కేంద్ర అవసరాల కార్యక్రమంక్రింద రు. 176 కోట్లు, పీటి పారుదల, విద్యుత్ శక్తి పథకాల అమలుక్రింద రు. 650 కోట్లు, చమురుధర పథకంక్రింద రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక గ్రాంటుల కేంద్రమంచి అందగలవని ఆయనన్నారు.

రాష్ట్ర సత్వర అభివృద్ధికి లక్ష్యమతో కనపరుతూ సక్రమంగా వినియోగించేట్లు చూడటంలో పరిషత్‌కలిగివుందని ప్రతి ప్రతిపాదనకు, అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

సమావేశానికి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పేనమూరి గోపాలకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.

102 మంది టికెట్ లేని ప్రయాణీకులకు జైలు శిక్ష

కలకత్తా, ఫిబ్రవరి 19

అగ్నేయ రైల్వేలోని ఏడు డివిజన్లలో యిటీవల మెజిస్టీరియల్ చెకింగ్ జరిగిన సందర్భంగా పట్టుబడినవారిలో 102 మందికి జైలుశిక్ష విధించడం జరిగింది.

పట్టుబడిన మొత్తం 468 ప్రయాణీకులలో టికెట్ లేనివారు, సరియైన టికెట్ లేనివారు వున్నారు. వీరిలో కొందరు ఛార్జీలు, జరిమానాలు చెల్లించారు. ఇవి చెల్లించనవారిలో 102 మందికి జైలుశిక్షవిధించడం జరిగింది.

సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన

కృష్ణా ఆర్. టి. సి. కార్మికుల నిర్ణయం

విజయవాడ, ఫిబ్రవరి 25

రీజియన్‌లోని వివిధ యూనియన్లలో కార్మికులు పనిచేస్తున్నారు, మేనేజర్ కండక్టర్, యూనిఫారమ్ సరఫరా తదితర సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించకపోతే మార్చి రెండవ వారంలోపు రీజియన్ వ్యాప్తంగా ఆర్. టి. సి. కార్మికులు ఆందోళనకు పూనుకొనవలసి వస్తుందని యిటీవల గుడివాడలో జరిగిన కృష్ణా బ్రాంచ్ ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ సమావేశం హెచ్చరించింది.

రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమంలో భాగంగా రీజియన్‌లోని అన్ని యూనిట్లలో మార్చి 4, 5 తేదీలలో సమ్మె బ్యాలెట్ నిర్వహించటానికి కార్యక్రమం తీసుకొన్నది.

కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ పళ్ళత్వ పెంపుదలను మార్చి 25 లోగా పూర్తి చేయటానికి కార్యక్రమం తీసుకున్నది. బ్రాంచ్ ఆఫీసు కార్యదర్శిగా శ్రీ వి. మల్లికార్జునరావును, బ్రాంచ్ యూనియన్ న్యాయ సలహాదారుగా శ్రీమతి తనవర్తిత్యోన్నిసుకమహేశంనియమించింది.

సమావేశానికి బ్రాంచ్ ఉపాధ్యక్షులు శ్రీ వెల్లంకి నారాయణ అధ్యక్షత వహించారు. బ్రాంచ్ కార్యదర్శి శ్రీవి. రామారావు ప్రవేశపెట్టిన నివేదికను తర్వాత నిర్ణయాలు తీసుకున్నది.

రు. 4 లక్షలు వసూలు

అగ్నేయ రైల్వేలో టికెట్ లేని ప్రయాణీకులనుండి

కలకత్తా, ఫిబ్రవరి 21

1973 డిసెంబరునాటికి అంతమధ్యే మూడునెలల కాలంలో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న 33, 028 మందిని పట్టుకొని వారినుండి రు. 4 లక్షల రూపాయల కన్నా పైగా వసూలు చేసినట్లు అగ్నేయ రైల్వే ప్రకటించింది.

గుత్తపెట్టుబడిదారీ సంస్థల్లో ప్రభుత్వ డైరెక్టర్లు

నియామకం జరగదని లోక్‌సభలో సమాధానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

పెద్దగుత్త పెట్టుబడిదారీ సంస్థల యేనేజింగ్ బోర్డులలో ప్రభుత్వ డైరెక్టర్లను నామినేట్ చేసే ప్రతిపాదనలేవీ ప్రభుత్వం నేడు తెలిపింది.

అండర్ సెక్రటరీ యస్. బాలసుబ్రహ్మణ్యం, బ్లాక్‌మార్కెట్టు అక్రమ వసూలుచేసిన నేరాలను ద్యాప్తు చేయడం, గుత్త పెట్టుబడుల కమిషన్ నివేదికలో లేదు. వాటిపై చర్యలు తీసుకోవడానికి ఇతర చట్టాలు ఉన్నాయనికూడా ప్రభుత్వం తెలిపింది.

15 విదేశీ అనివార్య కంపెనీలకు సంబంధించిన గుత్త పెట్టుబడుల విరోధక చట్టం క్రింద వచ్చిన తీర్పులపై ద్యాప్తు పురోగతిలో వున్నది. ఆ కంపెనీలలో కాడ్బరీ ప్రైవేట్ లిమిటెడ్, యూనియన్ కార్బైడ్, ఫైజర్, కోకాకోలా ఎగుమతి కార్పొరేషన్, గ్రామఫోను కంపెనీ, ఆశోక్ లేలాండ్, ఇండియన్ అల్యూమినియం ఉన్నాయని సభకు తెలియజేయబడింది.

యల్. ఐ. సి. పెట్టుబడులు

శ్రీ చవాన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

పెట్టుబడులకు సంబంధించి బ్యాంకులమీద యల్. ఐ. సి. సమానంగా చూడగూడదని ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

పెద్ద వ్యాపార సంస్థలకు యల్. ఐ. సి. యిచ్చిన రుణాలకు సంబంధించి కమ్యూనిస్టు సభ్యులు కల్యాణరాయ్ ప్రభృతులు ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ యల్. ఐ. సి బ్యాంక్‌లమధ్యగా పెట్టుబడులు యిచ్చే సంస్థ కాదనీ, పాలసీదార్ల డబ్బు రక్షణను దృష్టిలోకొని పెట్టుబడి యిస్తాయని మంత్రి అన్నారు.

పెద్ద వ్యాపార సంస్థలకు యల్. ఐ. సి. పెట్టుబడులు పెడుతున్నదన్నవిమర్శనుఆయన తిరస్కరించారు.

1971-72 సంవత్సరంలో యల్. ఐ. సి. పెద్ద వ్యాపార సంస్థలకు 35 లక్షల రూపాయలు యిచ్చింది. 1972-73 సంవత్సరంలో 175 లక్షలు యిచ్చింది అని ఆయనచెప్పారు.

కల్యాణరాయ్ విమర్శ

యల్. ఐ. సి గుత్త కుటుంబాలను ప్రోత్సహిస్తున్నదనీ, వారికి అధికంగా పెట్టుబడులు పెడుతున్నదని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కల్యాణ్‌రాయ్ విమర్శించారు.

ప్రధానితో చిమన్ భాయ్ పటేల్ భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

గుజరాత్ మాజీముఖ్యమంత్రి చిమన్‌భాయ్ పటేల్ ఈ రోజు ఉదయం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకున్నారు.

రాష్ట్రపరిస్థితులపై అమెకు వివరించారు.

మహారాష్ట్ర లెజిస్లేచర్ భవనం ఘెరావ్

అధిక దరలకు వ్యతిరేకంగా 15 వేల మంది ప్రజలచే

బొంబాయి, ఫిబ్రవరి 25

మహారాష్ట్ర లెజిస్లేచర్ భవనాన్ని వేలాదిమంది ప్రజలు నేడు 8 గంటలవాలు ఘెరావ్ చేశారు.

వామపక్ష డెమోక్రటిక్ యూనియన్ ఉ, రాజకీయ పార్టీలు యిచ్చిన పిలుపుపై 15 వేల మంది ప్రదర్శనలు కౌన్సిల్ హాలుకు వెళ్ళి అదే రోడ్డును మూసివేస్తూ రాత్రి 11 గంటల వరకు ఘెరావ్ చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ఘెరావ్ చేస్తున్న నిర్వాహకుల ప్రతినిధి వర్గంతో గంటసేపు చర్చించిన అనంతరం ఘెరావ్‌ను ఉపసంహరించుకునేందుకు ప్రజలు అంగీకరించారు.

అధిక ధరలను వ్యతిరేకిస్తూ, రేషన్ పెంచాలని కోరుతూ జరిగే యీ ఘెరావ్ శాంతియుతంగా జరుగుతుందని నిర్వాహకులు ప్రకటించారు. ఘెరావ్‌లో జనతంఘ్ సెంక్యులర్ పార్టీలు కూడ పాల్గొంటున్నాయి.

గత శుక్రవారం జరిగిన 'బంబాయాదం' తర్వాతి అందోళన కార్యక్రమంలో భాగంగా ఈ ఘెరావ్ జరిగింది.

లెజిస్లేచర్ సమావేశం పాయంత్రం ఆరు గంటలకు ముగిసినప్పటికి రాత్రి పదకొండుగంటలవరకు సభ్యులు, మంత్రులు ఇండ్లకు వెళ్ళకుండా ఘెరావ్ సాగింది.

ఎమర్జెంటీ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించేందుకు ఘెరావ్ జరుగుతున్న ప్రాంతమంతా పోలీసులతో నింపివేయబడింది. ఘెరావ్ సాయంత్రం మూడు గంటలకు ప్రారంభమయింది.

ఘెరావ్ ముందు ప్రజల ప్రదర్శనగా ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ లెజిస్లేచర్ భవనానికి చేరుకున్నారు.

ప్రదర్శన ఆజాద్ మైదానం మీదుగా లెజిస్లేచర్ భవనంవద్దకు చేరుకున్నది.

దక్షిణ బొంబాయిలో ఈరోజు బంద్ జరిగినందువల్ల వీధులన్నీ నిర్మానుష్యంగా వున్నాయి.

లెజిస్లేచర్ సమావేశం పాయంత్రం పూర్తి కాకముందే కాంగ్రెస్ సభ్యులు, మంత్రులు బయటకు పోకుండా నిరోధించేందుకు ప్రతిపక్ష సభ్యుల భవనం ముఖద్వారంవద్ద బైఠాయించి జరిపారు.

లెజిస్లేచర్‌లో చర్చ

గత శుక్రవారం జరిగిన పోలీసు కాల్పులపై ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాలు ఉభయ సభలలో వీగిపోయాయి.

వాయిదా తీర్మానాలపై ఓటింగ్ సమయంలో ప్రతిపక్ష సభ్యులెవరూ లేరు. వారు భవనంముందు మంత్రులు, సభ్యులు బయటకువెళ్ళకుండా నిరోధించేందుకువెళ్ళారు.

తీర్మానాలపై చర్చకు హోం మంత్రి శ్రీ శరద్‌పవార్ సమాధానమిస్తూ జనసంపోషణాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.

మహారాష్ట్ర, గుజరాతీయుల మధ్య నగరంలో విభేదాలు సృష్టించేందుకు జనసంఘ్ ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు.

ధాన్యసేకరణ అధికారుల స్వైరవిహారం

కడప, ఫిబ్రవరి 15

గత నెల 29, 30 తేదీలలో కడపజిల్లాలో చెన్నూరు ఫిర్కా చిన్న మునుపల్లె, జంగంరెడ్డి పల్లె గ్రామాలలో ధాన్య సేకరణ అధికారులు స్వైరవిహారం చేశారు

ఇండ్లపై దాడులు చేయటం, అక్రమంగా అదనంగా కొంత ధాన్యం తీసుకోవటం, రైతులను బెదిరించి లంచాలు కాజేయడం, యింట్లోవున్న పేపర్ లైటులాంటి వస్తువులను తీసుకెళ్ళటం జరిగింది

ఇటువంటి హేయమైన కొలంగోట్టే వద్దకు అధికారులు వూసుకోకుండా చూడాలని జాలూకా రైతుసంఘ అధ్యక్షుడు శ్రీ యస్. నాగిరెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థుల విజయం

అనంతపురం, ఫిబ్రవరి 18

అనంతపురంజిల్లా పాంపిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ఈనెల 11, 12 తేదీలలో రిలే నిరాహారదీక్షలు జరిపి తమ డిమాండ్లను సాధించుకున్నారు.

కాలేజీ విద్యార్థులకు గ్రాంటు రు. 50 అకు పెంచి టిఫిన్ యివ్వటానికి, హైస్కూలు విద్యార్థులకు రు. 40 లోపే టిఫిన్ యివ్వటానికి, పాత హాస్టలు విద్యార్థులకు నవతి హాస్టళ్ళకు, బాలికలకు స్నానపుగదులు తదితర సౌకర్యాలు, విద్యార్థులందరికీ వైద్య సౌకర్యాలు కలుగజేయటానికి జిల్లా అధికారులు అంగీకరించారు.

విద్యార్థుల తరపున సంప్రతింపుల్లో యూనియన్ జనరల్ సెక్రటరీ శ్రీ పి. శ్రీనివాసులనాయుడు, కార్యదర్శులు శ్రీ మహమ్మద్ భాషా, వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీ రంగస్వామి, రియాజుద్దీన్, ట్రెజరర్ శ్రీ పి. పాయినాడ్, శ్రీ రాజాలు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల రిలే నిరాహార దీక్షలు

— గుంతకల్లులో

గుంతకల్లు, ఫిబ్రవరి 21

గుంతకల్లులో పాంపిక-సంక్షేమ హాస్టల్ విద్యార్థుల యూనియన్ ఆధ్వర్యాన మూడు రోజులు రిలే నిరాహార దీక్షలు జరిగాయి.

ఈ విద్యార్థుల కోర్కెలను బలపరుస్తూ ఈనెల 13 న కాలేజి విద్యార్థుల ఒక రోజు సమ్మె చేశారు

గ్రాంటు పెంచాలని, బాలికల హాస్టల్‌లో స్నానపు గదులు, మరుగుదొడ్లు నిండుగా ఏర్పాటుచేయాలని, నీళ్లసౌకర్యం పెంచాలని, వైద్యసౌకర్యం కలిగించాలని, అంతగొండి తనంగా వ్యవహరించే వార్డెన్లను శిక్షించాలని హాస్టల్ విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

నిరాహార దీక్షలు ముగింపు సందర్భంగా జరిగిన సభలో పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ శె. వి. సురేష్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థి నాయకులు శ్రీయుతులు నెట్టి కంటయ్య, సామియేలు, ఓబులేసు కూడా మాట్లాడారు.

ఏప్రిల్ 2 న రాష్ట్ర వ్యాపిత ప్రదర్శనలు

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి 23

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సమావేశం ఈనెల 16 వ తేదీ హైదరాబాద్‌లో శ్రీ కోండ్రు సుబ్బారావు అధ్యక్షతన జరిగింది.

ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జల యుల్లపందారెడ్డి రాష్ట్రం మొత్తంమీద పాగిన సభ్యత్వ ఉద్యమం, నిరక్షర పరిశోధన కార్యక్రమాన్ని సమీక్షించారు. వివిధ జిల్లాల మండి సభ్యులు చర్చలలో పాల్గొని తమ అభిప్రాయాలు వివరించారు.

రాష్ట్రం మొత్తంమీద అక్షర 66 వేల నాలుగు వందల రెట్టింపును సభ్యత్వానికి రాష్ట్ర, కేంద్రాలకి పంపుల చెల్లించారు. ఇంకొక పదివేలవరకు చేర్చించిన సభ్యత్వం వున్నదనీ దానికి త్వరలోనే రాష్ట్ర, కేంద్రాలకి పంపించాలని నిర్ణయించారు.

రాష్ట్రంలో అహారపరిస్థితి సందిగ్ధ తరుణంలో క్లిష్టంగా వున్నది. దరలు అప్పుడే పెరిగిపోతున్నాయి. రాష్ట్రమంతా ఒకే అహారమండలం చేసి దరలను అదుపులో పెట్టాలనన్న ప్రయోగం పూర్తిగా విఫలమైంది. ఇతర జీవితావసర వస్తువుల దరలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి.

గ్రామీణ ప్రాంతంలో ప్రతి వెయ్యి కుటుంబాలకు ఒక చౌకడిపో పెట్టి నియ్యం యితర జీవితావసర వస్తువులు పేదలకు అమ్మాలని.

సమాజంలో మిక్కిలి పేదలైన వ్యవసాయ కార్మికులకు కిలో నియ్యం రూపాయి చొప్పున సరఫరా చేయాలి. దీనికి ప్రభుత్వం అవసరమైన నిధులు యివ్వాలి.

నియ్యం, ముతకదాన్యం లోకు ఖాళ్ళాన్ని స్వాధీనం చేసుకోవాలనీ, అధిక దరలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 2 వ తేదీన ప్రదర్శనలు జరుపాలని వ్యవసాయ కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

వెటల్ రోలింగ్ వివాదం పరిష్కారం

జాలమంచి, ఫిబ్రవరి 25

మెటల్ రోలింగ్ అండ్ స్పిన్నింగ్‌మిల్లు యజమానులకి ఆ పరిశ్రమలో పనిచేసే కార్మికులకి వచ్చిన వివాదం 31 రోజుల లాకవుట్ అనంతరం జిల్లా లేబరు ఆఫీసరు శ్రీ నుడుపోత్తమరావు సమక్షంలో ఈనెల 23 న పరిష్కారమైంది.

ఈ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు పూర్వం ఇచ్చే పీస్ రేటు పద్ధతికాక నెలవారీ జీతాలపై పనిచేయాలని యజమానులు పెట్టిన డిమాండును యూనియన్ తిరస్కరించిన పరిణామంగా యాజమానులపై పరిశ్రమలో గత 31 రోజులు లాకవుట్ కొనసాగింది.

రుపాయి విన్న యూనియన్ తరపున శ్రీయుతులు చిట్టూరి ప్రభాకర్ దొరరి, సుబ్బారావావు, బొల్లంగి సుబ్బారావులు, యజమానం తరపున శ్రీయుతులు యస్. గంగిరెడ్డి, డి. నరసింహులు ప్రభృతులు జిల్లా లేబరు ఆఫీసరు సమక్షంలో సంప్రదింపులు జరిపారు.

ఈ క్రింది ఒప్పందం చేసుకున్నారు.

ఈ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు పూర్వపు పద్ధతిలో పీసు రేటులు యివ్వడానికి యజమానులు అంగీకరించారు.

లాకౌట్ కాలంలో కార్మికులకు యివ్వవలసిన డబ్బుకు సంబంధించి లేబరు కమిషనర్ తీర్పుకూ, లాకౌట్ అనంతరం కార్మికులకు చెల్లించాల్సిన అడ్వాన్సులకు సంబంధించి జిల్లా లేబరు ఆఫీసరు తీర్పుకు కట్టుబడి వుంటామని ఉభయ పక్షాలు అంగీకరించాయి.

ప్రభుత్వ హరిజన హాస్టళ్ళ అధ్వాన్న స్థితి

— విశాఖ జిల్లాలో

విశాఖపట్నం, ఫిబ్రవరి 22

విశాఖజిల్లాలో హరిజన బాలబాలికల నిమిత్తం 42 హాస్టళ్ళను ప్రభుత్వం నేడుగా నిర్వహిస్తున్నా, విద్యార్థులకు కనీసం సౌకర్యం కలిగించేది గానీ, సక్రమంగా సాగుతున్నది గానీ లేదు.

అందులో విశాఖపట్నంలో 40 మంది కాలేజి విద్యార్థులకు ఒకటి, 60 మంది హైస్కూలు బాలికలకు ఒకటి, 100 బాలురకు ఒకటి నడుపుతున్నారు.

వీటిమీద కొన్ని ఫిర్యాదులున్నాయి. మచ్చుకు చెంగలరావుపేటలో వున్న బాలుర హాస్టల్ 1956 మంది ఒకటిన్నయింటిలో గడుపుతున్నారు. దీనిప్రమాణం లెక్కల ప్రకారం 100 మంది. కానీ వున్నవారు 63 మంది విద్యార్థులు.

ఈ యిళ్ళు యిప్పటికే కొంతభాగం కూలిపోయింది. ఏమాలా చూసినా చెత్తా, చెదారం దుర్గంధం. లైట్లులేక చీకటిలోనే వుండువాడు, కప్పు కూలిపోయినందున దిగువన వున్న కొట్టాం లాంటి 6 గదులలో పిల్లలున్నారు.

ఇక తిండి పరిస్థితిచూస్తే రోజుకు 3 కిలో బియ్యం యిస్తాడు. ఉదయం కొంచెం గంజినన్నం, మధ్యాహ్నం, రాత్రి కొద్ది అన్నంతో అర్ధాకలితో గడుపుతున్నారు.

బలవర్ధక ఆహారం అసలేలేదు. కనీసఅకు కూరనైనా యివ్వడం.

గత్యంతరం లేక కార్మికులకు పూర్వపు పద్ధతిలో పీసు రేటులు యివ్వడానికి యజమానులు అంగీకరించారు.

లాకౌట్ కాలంలో కార్మికులకు యివ్వవలసిన డబ్బుకు సంబంధించి లేబరు కమిషనర్ తీర్పుకూ, లాకౌట్ అనంతరం కార్మికులకు చెల్లించాల్సిన అడ్వాన్సులకు సంబంధించి జిల్లా లేబరు ఆఫీసరు తీర్పుకు కట్టుబడి వుంటామని ఉభయ పక్షాలు అంగీకరించాయి.

సోవియట్ హర్షం

(1 వ పేజీ తరువాయి)

గుర్తించుకోవడంద్వారా ఉపఖండంలో ఒక సూచనార్థమైనదిగా తెలుపబడింది. పరిష్కరించబడనివన్నీ అన్ని సమస్యలు పరిష్కరించుకోవడంద్వారా, పరిష్కరించుకోవచ్చునని తాను విశ్వసిస్తున్నట్లు బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ ముజిబుర్‌రహ్మాన్ లాహోరు విమానాశ్రయంలో నేడు ఉదయం పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

మనం అందరం సమానత పూర్వకంగా వ్యవహరించేందుకు ఉన్నదు దూరం సమయం అయింపని, మూడు దేశాలు. భారత్-బంగ్లాదేశ్, పాకిస్తాన్ ఏలీ ఒప్పందం ప్రకారం తలెత్తి దర్పించి సంతృప్తి కలిగిన పరిష్కారాన్ని కనుగొన వచ్చునని తాను విశ్వసిస్తున్నట్లు పాకిస్తాన్ యుద్ధఖైదీల విషయంలో చేసిన వ్యాఖ్యకు సమాధానం చెప్పారు.

ఇస్లామిక్ దేశాల మహాసభలో పాల్గొన్న బంగ్లాదేశ్ ప్రధాని ముజిబుర్ రహ్మాన్ పాకిస్తాన్ ప్రధాని భుట్టోకు, పాకిస్తాన్ ప్రజలకు అభినందనలు తెలిపారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు చౌధరీ పజల్ ఇలాహీ, సంతకాలు ముఖ్యమంత్రి ముస్తఫాఖాన్ ముజిబుర్ రహ్మాన్‌కు వీడ్కోలు యిచ్చేందుకై విమానాశ్రయానికి వచ్చారు. ఆయనకు వీడ్కోలు యిచ్చేందుకై యింకా ఎలుపురు ప్రముఖులు హాజరయ్యారు.

పాకిస్తాన్ సాయుధ సైనికులు ముజిబుర్ రహ్మాన్‌కు సైనిక వందనం చేశారు. ఆయన విమానం ఎక్కగానే, 21 పిరంగులు పేల్చారు.

సాదత్ సంతృప్తి

పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను సమానాన వరకడంలో గణనీయమైన పాత్ర వహించిన తజిష్ట అధ్యక్షుడు అన్వర్ సాదత్, ఉభయ దేశాలు ఎదుస్సరం దౌత్యస్థాయిలో గుర్తించుకున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు.

ఉభయదేశాలు పరస్పరం గుర్తించుకోవడంవల్ల, ఒక నూతన సహకార శకం ప్రారంభమైందనీ, ఉభయదేశాల మధ్య వున్న సమస్యల పరిష్కారానికి మార్గాన్ని సుగమం చేసేందుకు యీ పైపరి సహాయపడుతుందని ఢాకా విమానాశ్రయంలో ఆయన వ్యవదేశం వెళ్ళడానికి ముందు పత్రికల వారితో ప్రసంగిస్తూ చెప్పారు. పై లక్ష్యాన్ని సాధించడంలో తమవంతు పూర్తి సహకారాన్ని, సమ్మతాన్ని అందచేస్తుందని అన్నారు. పాదత్ ఢాకాలో మూడు గంటలసేపు వున్నారు.

అరబ్బు ప్రజలు ఇజ్రాయిల్ దురాక్రమణకు వ్యతిరేకంగా జరిపినపోరాటంలో బంగ్లాదేశ్ ప్రజలు వారివెనుక నిలబడ్డారని, అట్టి ప్రజల దేశమైన బంగ్లాదేశ్‌ను సందర్శించడం గర్వించదగినదని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

తాను తిరిగి బంగ్లాదేశ్‌ను సందర్శిస్తానని, అయితే, యీలోగా బంగ్లాదేశ్ ముఖ్యమంత్రి తమను సందర్శిస్తారని పాదత్ చెప్పారు. తన ఆహ్వానాన్ని ముజిబుర్‌రహ్మాన్ అంగీకరించినట్లు కూడా ఆయన తెలిపారు.

వర్ధమాన దేశాలకు నూనె ఎగుమతులపై ప్రత్యేక రాయితీలు యిచ్చేందుకు అరబ్బు ప్రదేశాలకి, ఆసియ దేశాలకు మధ్య అవసరమైన సన్నాహాలు జరుగుతున్నాయని పాదత్ చెప్పారు. ఆఫ్రికా దేశాల విషయంలో యిదివరకే అటువంటి ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు.

భారత్‌కు ముజిబ్ సందేశం

ఉపఖండ సంబంధాలలో మాతన్యాయం తెరవబడిన దృష్ట్యా, మన ప్రజల ప్రయోజనాలకై శాంతి, సౌమనస్యాలను ముందుకు గొనిపోగలమనే ధైర్యంతో వుండవచ్చునని ముజిబుర్ రహ్మాన్ భారతప్రధానికి పంపిన సందేశంలో తెలిపారు.

గౌరవప్రదమైన ఆలక్ష్యపారవశ్యం బంగ్లాదేశ్, భారత్ మధ్యగల ప్రగాఢమైన అవగాహనలు, ఉభయదేశాలు కొనసాగించే సంయుక్త కృషి ఎంతగానో తోడ్పడగలవని ఇస్లామిక్ మహాసభనుండి భారత భూభాగం మీదుగా వ్యవదేశం వెళుతూ భారత ప్రధానికి పంపిన సందేశంలో తెలిపారు.

బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి ప్రకటన

"పాకిస్తాన్ నాయకులతో ప్రత్యక్షంగా అధికారపూర్వకంగా సంబంధాలు ఏర్పాటు చేసుకోడానికి ఇస్లామిక్ దేశాల మహాసభ బంగ్లాదేశ్‌కు తోడ్పడిందనీ, "యిది ఇదా రంభమనీ బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి కమర్‌హుస్సేన్ నేడు ఢాకాలో చెప్పారు. ఉభయదేశాల మధ్య పరైన ఎద్దతిలో సంబంధాల ప్రారంభ మయ్యేయనికూడా ఆయన తెలిపారు. కమర్‌హుసేన్ పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ పైవిధంగా చెప్పారు.

ఉభయదేశాల సమస్యలపైన పాకిస్తాన్ నాయకులతో చలపాట్లు జరిపినట్లు ఆయన చెప్పారు.

గూడూరు చేనేత కార్మికులజనరల్ బాడీ

ఇళ్ళ స్థలాలకై డిమాండ్

గూడూరు, ఫిబ్రవరి 23

గూడూరులోని చేనేత కార్మికులకు ఏడ మర గూడూరులో వున్న ఆనాదీన బంజరులో ఇళ్ళ స్థలాలు మంజూరుచేసి పట్టాలివ్వాలని కోరుతూ నిజాం చేనేత కార్మిక సంఘ జనరల్‌బాడీ సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశం యీనెల 28 న శ్రీ కాళ్ళ రమణయ్య అధ్యక్షతన జరిగింది. 9 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సంఘాన్ని రిజిస్టరు చేయింది. ఎ. ఐ. టి. యు. సి.కి అనుబంధించాలని తీర్మానించారు.

నిత్య జీవితావసర వస్తువుల దరలు అదుపులో పెట్టాలని, బియ్యం లోకు ఖ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతూ మరో తీర్మానం చేశారు.

అనమ్మతివర్గనాయకుల సస్పెన్షన్‌కు ఖండన

16 మంది ఎమ్మెల్యేల శాసన సభ్యులచే

పాట్నా, ఫిబ్రవరి 23

మధుపని నియోజకవర్గం ఉప ఎన్నికల్లో పార్టీ క్రమశిక్షణ కార్యక్రమాన్ని పాల్గొన్న రని అసమ్మతివర్గ నాయకులు శ్రీయుతులు నాగేంద్రయాదవ్, ఎల్. ఎన్. మిశ్రాలను కాంగ్రెస్ పార్టీలు సభ్యత్వం నుండి తొలగించారని పీసీసీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పీతాంబరసేన్ ప్రకటించిన నిర్ణయాన్ని 16 మంది అసమ్మతి వర్గ ఎం. ఎల్. ఏ లు తీవ్రంగా ఖండించారు.

తమ వాదనకులపైన వచ

అధిక ధరలను అరికట్టకపోతే తీవ్రమైన పరిణామాలు

లోక్‌సభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా హెచ్చరిక; అభినందన తీర్మానంపై ఉభయసభల్లో చర్చ ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

ధరల పెరుగుదలను అరికట్టని పక్షంలో తీవ్రమయిన పరిణామాలు ఏర్పడుతాయని నేడు లోక్‌సభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా హెచ్చరించారు.

రాష్ట్రపతి ప్రసంగానికి అభినందనలు తెలియచేసే తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొంటూ ప్రకటించిన విధానాలు, కార్యక్రమాలుండి కాంగ్రెసుపార్టీ ప్రక్కకు వెళుతున్నదని విమర్శించారు.

అర్థిక రంగంలో పై పల్కాలను వ్యంగ్య ధోరణితో విమర్శిస్తూ అనేకరంగాలలో ప్రభుత్వం స్థానంపంపాదించుకున్నదనిచెప్పుకున్నప్రభుత్వం మరోమూడుకొత్త రికార్డులనుపట్టించుకున్నట్లు ఎందుకు చెప్పలేదని అన్నారు.

ప్రభుత్వం పట్టించిన మూడు కొత్త రికార్డులు (1) ఒకే సంవత్సరంలో 26 శాతం ధరలు పెరగటం (2) ఒకే సంవత్సరంలో లోటు పెద్దమొత్తాలకు పెరగటం (3) ఒకే సంవత్సరంలో పదివేల కోట్లకు పైగా కరెన్సీని తలరాతలో చెయ్యటం.

రాష్ట్రపతి ప్రసంగం ప్రజలను అసమానంగా చేస్తున్నదని, న్యాయమైన కార్మికుల అసంతోషాన్ని బాగా రగిల్చేదిగా వుందని విమర్శించారు.

పెద్దనోట్ల చలామణిని రద్దుచేసి నల్లధన నిర్మూలన జాతీయం చేయాలని శ్రీ గుప్తా డిమాండ్ చేశారు.

ఉద్యోగాలలో పాల్గొన్న అనేకమంది నల్లధనాన్ని బ్లాక్‌మార్కెట్లు, దొంగ విద్యాదారులపై చర్యలు తీసుకోవటంలో ప్రభుత్వ వైఫల్యమే ధరల పెరుగుదలకు కారణమని అన్నారు.

అలాగే కాంగ్రెసు పక్షాలు మాత్రం పన్నులు, అందోళనలద్వారా ఉత్పత్తులు దెబ్బతిని ధరలు పెరిగాయని చెప్పారు.

ప్రతిపక్ష పక్షాలు దేశంలో ఏర్పడిన కొరత పరిస్థితిని అనవసరాతీతమనికొని పొంపొందించిన వాతావరణాన్ని సృష్టించడానికి పూనుకొంటున్నారనికాంగ్రెస్ పక్షాలు ఆరోపించారు.

కాంగ్రెస్ పక్షాలు శ్రీ వి. కె. దాస్ నాయకత్వాన్ని ప్రతిపాదిస్తూ రాష్ట్రపతి ప్రసంగం వాస్తవాన్ని విడమరిచే పత్రంగా పేర్కొంటూ ప్రభుత్వం చేపట్టిన అనేక రాష్ట్రాల పేరణ విధానం విషయం గానీదేని, నంచేటి వ్యవస్థను బలిపీఠం చేయాలని అన్నారు.

తీర్మానాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ పక్షాలు శ్రీ అస్సన్‌సహాల మాట్లాడుతూ దేశంలోదేశ, సెమనలా కాన్ని శక్తులు ప్రజాస్వామ్యాన్ని దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నాయని, ఈ శక్తులు దేశంలో అలజడుల్ని, హింసా కార్యల్ని ప్రేరేపించ చేస్తున్నాయని అన్నారు

ఇతర పార్టీలు మాదిరిగానే 1969 1971 మధ్య కాలంలో ప్రజలకు చెప్పిన ఉన్నతాశయాలను కాంగ్రెస్ నిమ్మరించడం జరిగిందని ఆయన అంగీకరించారు.

రాష్ట్రపతి ప్రసంగం వాస్తవాలను వక్రీకరించేసిగాను, విషయం కప్పిపుచ్చేదిగాను వుందని మార్క్సిస్టు పక్షాలు శ్రీ జ్యోతిర్మయిలాను అన్నారు.

రామన్న పరిణామాలను ప్రభుత్వం గుర్తించలేదని, ధరల పెరుగుదల ప్రసంగ మంతా వున్నదని శ్రీమతి గాంధీ సమర్థించుకోవడం ఆశ్చర్యంగా వుందని ఆయన అన్నారు.

అనివీటికి వ్యతిరేకంగా గుజరాత్ ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు, యువకులు జరిపే పోరాటాన్ని ఆయన అభినందించారు.

రికార్డు స్థాయికి బంగారం ధర

పారిస్, ఫిబ్రవరి 25

పారిస్ మార్కెట్‌లో బంగారం ధర నేడు రికార్డు స్థాయికి పెరిగింది.

మార్కెట్ ప్రారంభించినప్పుడు ఔన్సు బంగారం ధర 178.04 డాలర్లు వుంది.

అలాగే లండన్ మార్కెట్‌లో బంగారం ధర 187 డాలర్లకు పెరిగింది.

ఘంటసాల సంగీత కళాశాల అభివృద్ధి కమిటీ

విజయవాడ, ఫిబ్రవరి 25

విజయవాడలోని ఘంటసాల సంగీత కళాశాల అభివృద్ధికై శ్రీ పర్వతనేని ఉండ్రకోటరావు అధ్యక్షులుగా యిటీవల ఒక అభివృద్ధి కమిటీ ఏర్పడింది.

ఈ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. కామరాజు, శ్రీ శివనాగకృష్ణయ్య, కాసనపల్లి శ్రీ ఆనిపాషా, కార్యదర్శులు శ్రీ వి. సత్యబాబు శ్రీ దమ్మాంపాటి రామారావు, శ్రీ అర్జా రామారావు, కోశాధికారి విజయవాడ సంగీత కళాశాల ప్రిన్సిపాల్, సభ్యులు: పార్లమెంట్ సభ్యులు శ్రీ కె. శ్రీ వి. వి. రావు, శ్రీ కె. యస్. ఆర్. ప్రసాద్, శ్రీయుతులు దాసా సత్యనారాయణ, డాక్టర్ యస్. సత్యనారాయణ, యస్. టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎస్. వి. రంగారావు, కోడ సుబ్రహ్మణ్యం, వై. వి. రామప్రసాదు, చదలవాడ వెంకట్రావు, వారిండి కనకారావు, రాజబాబు, శ్రీమతి పాపిత్రి.

వర్థమాన దేశాలకు కన్సెషన్ రేటుపై మూవె సరఫరా

పాదచ్ వెల్లడి

ఢాకా, ఫిబ్రవరి 25

అతిన దేశాలకు, ముస్లిం దేశాలకు మూవెను కన్సెషన్ రేటుపై సరఫరా చేసే విషయాన్ని మూవె ఉత్పాదక దేశాలు పరిశీలిస్తున్నాయని ఈజిప్టు అధ్యక్షులు అన్వర్ సాదత్ నెడిక్కడ చెప్పారు.

ఆ ప్రకారం దేశాలకు కన్సెషన్ రేటుపై మూవె సరఫరా చేసేందుకు ఇప్పటికే అంగీకరించటం జరిగిందని, ఇదే సౌకర్యాన్ని అభివృద్ధి చెందని దేశాలకు అందించే విషయం పరిశీలనలో ఉంటున్నారు.

ఇక్కడి 140 నిముషాలు గడిపిన సాదత్ కైరో బయలుదేరే ముందు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితి పై కూడ బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబర్ రహ్మాన్‌తో చర్చించానని తెలిపారు.

గతాన్ని మరిచిపోయి, పాకిస్తాన్‌తో సోదరులు మాదిరిగా వ్యవహరించవలసిందిగా బంగ్లాదేశ్‌కు పలహా యిచ్చానన్నారు.

పశ్చిమాసియా సంక్షోభం, ఉపఖండ పరిస్థితి, ఇంధన సంక్షోభం, ద్విపక్ష సమస్యలపైనా చర్చించినట్లు తెల్పారు.

ఢాకా విమానాశ్రయంలో సాదత్‌కు వీడ్కోలుచెప్పినవారిలో బంగ్లాదేశ్ అధ్యక్షులు మహమ్మదుల్లా, ప్రధాని ముజిబ్, మంత్రి వర్గ సభ్యులు, దౌత్యాధికారులు వున్నారు.

కర్ణాటక అసెంబ్లీ సమావేశంలో వాకౌట్

బెంగుళూరు, ఫిబ్రవరి 25

కర్ణాటక ఉభయ శాసనసభలలో కొంత మంది ప్రతిపక్ష సభ్యులు గవర్నర్ ప్రసంగాన్ని బహిష్కరించగా కమ్యూనిస్టుపార్టీ సభ్యులు నిరసనగా వాకౌట్ చేశారు.

జడ్జెట్ సమావేశంలో గవర్నరు ప్రసంగాన్ని సెంథిల్, జనతాలు, మార్క్సిస్టు పార్టీ, భోమలిస్టుపార్టీ, రిపబ్లికన్‌పార్టీ ఇండిపెండెంట్లు బహిష్కరించారు. కమ్యూనిస్టుపార్టీ సభ్యులు గవర్నర్ ప్రసంగం ప్రారంభించినవెంటనే వాకౌట్ చేశారు.

సమావేశంలో గవర్నర్ ప్రసంగిస్తూ యీ సంవత్సరం రాష్ట్రంలో ఆహారపరిస్థితి మెరుగుగా వుండగలదని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. కన్నడ చౌకిదార్ నాయకుడు వదల్ వాగాలా గాడిదెలు, గొర్రెలతో సమానా సమావేశాన్ని జరపాలనే ప్రయత్నాలు నివలమయ్యాయి.

ఉభయ సభల బడ్జెట్ సమావేశం ప్రారంభం పంపర్నంగా దరల పెరుగుదలకు నిరసనగా గాడిదెలు, గొర్రెలు, కుక్కలతో ప్రదర్శన జరిపారు.

కేంద్రోద్యోగులతో సమానంగా కేరళ ఉద్యోగులకు డి. ఏ.

ప్రభుత్వ యోచన

తిరువనంతపురం, ఫిబ్రవరి 26

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కేంద్ర ప్రభుత్వం కొత్తగా నిర్ణయించిన డి. ఏ. రేట్లను వర్తింపజేసే విషయం ప్రభుత్వం పరిశీలిస్తోందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ నేడు శాసనసభలో చెప్పారు.

1970 నుండి ఈనాటివరకూ ఉద్యోగులకు యిచ్చిన సౌకర్యాలవల్ల ఎలా అసంగా రు. 26 కోట్లు అర్థవెతోందని అయన కమ్యూనిస్టుపక్షుల శ్రీ కృష్ణపిళ్లై ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు దీనితో ఈ అప్పు రు. 31 కోట్లకు పెరుగుతుందని అన్నారు.

ఫర్నేస్ ఆయిల్ కొరతవల్ల మందుల పరిశ్రమకుభయంలేదు

మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

దిగుమతి పన్నిడిల్లో ప్రభుత్వం ప్రాధాన్యతను తగ్గించింది, రు 10 కోట్లు విదేశీమారక ద్రవ్యం కలిగి వున్న మందుల పరిశ్రమకు వర్నేస్ ఆయిల్ కొరతవల్ల ఎటువంటి నష్టమూ ఉండదని పెట్రోలియం రసాయనాల శాఖామంత్రి శ్రీ డి. కె. బారువా నేడులోక్‌సభలో శ్రీసుప్తిపదర్శనం ప్రశ్నకు సమాధానం చెబుతూ అన్నారు.

మందుల పరిశ్రమకు మరో 15 శాతం విదేశీ మారక ద్రవ్యాన్ని మంజూరు చేయడం కూడా జరిగిందన్నారు.

మందుల పరిశ్రమకు కావలసిన వర్నేస్ ఆయిల్ పూర్తిగా అభ్యమయ్యేలా చూచేందుకుగాను పాంకేకాలిన్నిల్ శాఖ డైరెక్టర్ జనరల్ అధ్యక్షతన ఒకకమిటీని నియమించినట్లు కూడా మంత్రి చెప్పారు

ప్యాసింజర్ రైలుతో లారీ ఢీ

ఒక వ్యక్తి మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 25

విజయవాడ డివిజన్ దొనకొండ-గుంటూరు సెక్షన్‌లోని పర్చూరు-పేట సాతులూరు స్టేషన్ల మధ్య మనిషిలేని లెవెల్ క్రాసింగ్ వద్ద ప్యాసింజరు రైలును ఒక లారీ ఢీకొనటంతో ఒక వ్యక్తి మరణించాడు. మరో యిద్దరు గాయపడ్డారు.

మరణించినవ్యక్తి రైల్వేపోలీసు, లారీ డ్రైవర్, క్లీనరు గాయపడారు.

లెవెల్ క్రాసింగ్‌వద్ద లారీని డ్రైవరు ఆపాలని, రైలు లెవెల్ క్రాసింగ్ వద్దకు వచ్చినపుడు లారీని అకస్మాత్తుగా స్టార్టు చేశాడని దక్షిణ మధ్యరైల్వే ఒక ప్రకటనలో తెలియచేసింది.

పోలింగ్

(1వ పేజీ తరువాయి)

ప్రాతిపదికలు పోటీ చేస్తున్న వియోజక వర్గాలలో నేడు పోలింగ్ జరుగుతూ వుంది.

మొదటి, రెండవదఫా పోలింగ్‌లు 22, 24 తేదీలలో జరిగాయి

చిల్కా వియోజక వర్గంలో పోలింగ్ జరగడంలేదు.

అరు వియోజక వర్గాలలో ముగ్గురు ముగ్గురు పోటీ చేస్తున్నారు మిగతా వియోజక వర్గాలలో బహుముఖ పోటీ జరుగుతున్నది.

కటక్‌లో

కటక్‌లో నేడు పోలింగు మందకొడిగా ప్రారంభమైంది. మొదటి 3 గంటలలో 15 శాతం కంటె ఎక్కువ మంది ఓటు చేయలేదు.

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ విశ్వనాథ్ దాస్ నేడు ఓటువేశారు

బాలసోర్ జిల్లాలోని భద్రక్ లోక్, కోరాపుట్ జిల్లాలోని రాయగడలోను పోలింగ్ మందకొడిగా ఉంది.

జుహాఘడ్‌లో తర్వాయి

అనాపుడ్, ఫిబ్రవరి 24

అనాపుడ్ బిందీ పందర్భంగా జరిగిన గందర గోళాన్ని పురస్కరించుకొని జనాపుడ్‌లో నేటి మధ్యాహ్నం ఒంటిగంటనుండి కర్ఫ్యూ విధించారు. ఉదయం 6 గంటల వరకూ కర్ఫ్యూ విధించబడింది.

పెకింగ్‌లో బౌమిదిన్

లోక్యో, ఫిబ్రవరి 25

పైనాలో అధికార పర్యటన జరిపేందుకు అల్జీరియా అధ్యక్షులు బౌమిదిన్ నేడు పెకింగ్‌కు వచ్చారని నవచైనా వార్తాసంస్థ తెలిపింది.

మావె సంక్షోభం, పశ్చిమాసియా సమస్యలపై బౌమిదిన్ చర్చలు జరపవచ్చునని భావిస్తున్నారు.

మద్రాసు-గూడూరు రైల్వే మార్గం విద్యుదీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

మద్రాసు - గూడూరు, మద్రాసు - త్రివెళ్ళూరు సెక్షన్‌లలో విద్యుదీకరణ పనులకోసం పాలు అనేక ప్రాజెక్టుల నిర్మాణాలకు నిధుల కొరతవల్ల జాప్యం కలుగుతున్నదని రాజ్యసభలో తెలియజేయబడింది.

మద్రాసు-త్రివెళ్ళూరు సెక్షన్ విద్యుదీకరణకు 3.79 కోట్లు అర్థం పుంటుందని అంచనా వేయబడింది. దీనికి రు 17.56 లక్షలు మంజూరు చేయబడింది. మద్రాసు-గూడూరు విద్యుదీకరణ పనికొరకు రు 99.1 కోట్లు అర్థమవుతుందని అంచనా వేయబడింది.

మహమ్మద్ షఫీకు రేషిహోమా

నిధులు అర్థమైనపుడు తిరువనంతపురం-ఎర్నాకులం రైల్వేమార్గం విద్యుదీకరణ పనికొరకు చేపట్టడం జరుగుతుందని నేడు లోక్‌సభలో రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మహమ్మద్ షఫీకు రేషి హామీ యిచ్చారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ వయలార్ రవి ప్రతిపాదించిన యీ అంశంపై సభలో అర్థ గంటపాటు చర్చ జరిగింది.

చర్చలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ చంద్రప్పన్, శ్రీ జ్యోతిర్మయిబసు (మా), మధు లిమయే (సోష), శ్రీ జగన్నాథరావుజోషీ (జన) పాల్గొన్నారు.

చర్చకు సమాధానమిస్తూ శ్రీ కు రేషి ఇటీవల ఎర్పడిన ఆయిల్ సంక్షోభంవల్ల రైల్వే మార్గాల విద్యుదీకరణ విధానంలో కొన్ని మార్పులు రావచ్చునని చెప్పారు.

ధరల పెరుగుదలపై శ్రీ సింధే వివరణ

విశేష స్థాయిలో వస్త్రాల వ్యాపారం, అక్రమంగా విల్వ చేయటంతో పాటు అనేక కారణాలవల్ల ఆహారధాన్యాల, భోగ్యతైలాల ధరలు పెరిగాయని నేడు లోక్‌సభలో ఆహార శాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. పి. సింధే తెలియచేశారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ రజేస్ పేన్, ప్రభృతులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పై విషయం చెప్పారు.

ప్రభుత్వమార్కెట్‌లో ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణ దోరణులు, గత సంవత్సరం పంటలు సరిగా లేక పోవటంతో నిల్వల కొరత కూడా ధరల పెరుగుదలకు కారణమని ఆయనన్నారు.

ధరల పెరుగుదలనుఅరికట్టేందుకు అనేక చర్యలు తీసుకోబడుతున్నాయని ఆయన చెప్పారు.

భారత్ - ఎమిరెట్స్ సహకారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

యునైటెడ్ అరబ్ ఎమిరెట్స్, భారతం మధ్య సంబంధాలు మెరుగు పరుచుకోవాలని, ఆర్థిక, రాజకీయరంగాలలో సహకారాన్ని విస్తృతం చేసుకోవాలని నేడిక్కడ అంగీకరించారు.

విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌తో జరిగిన చర్చల సందర్భంగా యీఅంగీకారం కుదిరినట్లు అరబ్ ఎమిరెట్స్ విదేశాంగ మంత్రి అహ్మద్ అలీఫా - అల్ - సువాది తెలిపారు.

భారతదేశంలో నాలుగు రోజుల పాటు పర్యటించేందుకు ఇక్కడకు వచ్చిన సువాది తరోజు చర్చల పలితాలు రెండు దేశాలకు ప్రయోజనకరంగా వుంటాయన్నారు.

సమాన హక్కులకోసం పోరాటాలకు కదలండి

వక్కలగడ్డ సభలో మహిళలకు శ్రీమతి విమలాపరూకీ పిలుపు

వక్కలగడ్డ, ఫిబ్రవరి 25

సమాన హక్కులకోసం, మహిళలు సమైక్య పోరాటాలు సాగించాలని భారతీయ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి విమలాపరూకీ పిలుపునిచ్చారు.

రెండురోజులపాటు ఇక్కడజరిగిన ప్రవేశ మహిళా సమాఖ్య ద్వితీయమహాసభల ముగింపు సందర్భంగా గత రాత్రి జరిగిన బహిరంగ సభలోఆమె ప్రసంగించారు. ప్రవేశ్ సమాఖ్య నూతన అధ్యక్షులు శ్రీ మతి బిజ్‌రాజిగౌడ్ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ మతి పరూకీ ప్రసంగాన్ని శ్రీ తుమ్మగంటి నాగేశ్వరరావు అనువదించారు.

సభకు 5000 మంది ప్రజలు హాజరయ్యారు. చుట్టుప్రక్కల అనేక గ్రామాల నుండి కూడ జనం వచ్చారు. గడగడ వణికే చలిలోకూడ అర్థరాత్రి దాటే వరకు ప్రజలంతా శ్రద్ధగా వినటం ప్రసంగాలను విన్నారు.

మహిళాసమాఖ్య నాలుగేళ్ళకి జరిపే మహాసభలు, జాతీయ - అంతర్జాతీయ స్థాయిల్లో సాధించిన గుర్తింపు, పరిస్థితులు శ్రీమతి పరూకీ వివరించారు.

సరళాదేవి ప్రసంగం

పరమైన ధరలకు నిత్య జీవితావసర వస్తువులు అందేందుకూ, విద్యాధిక, విరక్త రాష్ట్ర మహిళలకు ఉపాధికల్పనకూ మహిళా సమాఖ్య భవిష్యత్‌లో ఎన్నో ఆందోళనలు నిర్వహించనున్నదని ప్రవేశ్ సమాఖ్యకు తిరిగి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శ్రీమతి గుజ్జల సరళాదేవి అన్నారు.

సమావేశంలో శ్రీని కేవలం భోగభాగ్యాల 'సరకు' స్థాయికి దిగజార్చడం, వ్యాపార ప్రకటనలనుండి వస్త్రికరణవరకు జరుగుతున్న కరంగా చిత్రీకరణదాన్ని అమ నిరసించారు.

సమాజంలోవస్తువుల్ని మార్చుంపట్ల మహిళలు యిక పై ప్రేక్షకులుగా వుండలేరన్నారు. రాష్ట్రంలో మహిళా ఉద్యమం పురోగమనాన్ని వివరించారు.

ప్రవేశ్ సమాఖ్యకు కార్యదర్శిగా ఎన్నికైన ఆంధ్ర రాజకుమారి ప్రసంగిస్తూ మహిళ సభను జయప్రదం చేయడానికి కోర్చుకున్న వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

మహాసభ తీర్మానాలు

అధిక ధరలు, సామాజిక అన్యాయాలు, వరకట్నం, నిరుద్యోగం, భూపంపకాలు వంటి తీవ్రసమస్యలపైనా, భవిష్యత్ కార్యక్రమానికి సంబంధించి మహాసభ తీర్మానాలు చేసింది.

భారతీయ మహిళాసమాఖ్య పిలుపుమేరకు "అందరికీఆహారం-సామాజికభద్రత పాలు"అనే నినాదంతో మార్చి 8 వ తేదీనుండి నెలాఖరు వరకు వళలూ, ప్రదర్శనలూ జరపాలి. చాక్ డిపోల సంఖ్య పెంపుకై ఆందోళన చేపట్టాలి

కట్నం పెళ్ళిళ్ళను బహిష్కరించండి !

సమాజంలో అడిది అణగదొక్కబడి ఉండడానికిగల ప్రధాన కారణాల్లో ఒకటైన కట్నానికి వ్యతిరేకంగా పోరాడాలని మహాసభ తీర్మానించింది. కాంగ్రెస్ నాయకుడు సాంబ్రదాయానికి వ్యక్తి చెప్పాలని యువతీయువకులకు తెలిపేందుకు సెమినార్‌లు, గోష్ఠులు ఏర్పాటు చేయాలి కట్నాల పెళ్ళిళ్ళను మహిళా సమాఖ్య పక్షాలు బహిష్కరిస్తాయి. కట్నాలు లేకుండా తమ పిల్లల పెళ్ళిళ్ళు చేయడంలో సమాఖ్యపక్షాలు ఆదర్శంగా నిలవాలని తెలిపింది.

భారతీయ మహిళా సమాఖ్య 20 వ వార్షికోత్సవ సందర్భంగా విస్తృతంగా నెల పొడుగునా పాటు ప్రదర్శనలు, సమావేశాలు యితర కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపింది.

ఈ కార్యక్రమంతోపాటు సభ్యత్వ కార్యక్రమంకూడా నిర్వహిస్తారు.

మార్చి మాసాంతానికి బోనస్ నివేదిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

మార్చి మాసాంతానికి బోనస్ సమీక్ష కమిటీ తన నివేదికను సమర్పించవచ్చును. ఈ విషయాన్ని లోక్‌సభలో కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ యస్ యం. బెనర్జీ ప్రశ్నకు సమాధానంగా దివ్యాలీ కార్మిక మంత్రి శ్రీ బాణగోవిందవర్మ తెలిపారు.

వేండలో షూటింగ్

తిరువనంతపురం, ఫిబ్రవరి 26

కోభన్‌బాబు, శారద నటిస్తున్న నూతన చిత్రం షూటింగ్ విన్న ఇక్కడికి 2 మైళ్ళ దూరంలో ఉన్న వేండలో ప్రారంభమైంది. షూటింగ్‌కు లక్ష్మీ కంబైన్స్‌కు చెందిన శ్రీ జయదేవ్ ప్రారంభోత్సవం చేశారు.

హైదరాబాద్‌లో స్వర్ణకారుల ప్రదర్శన

హైదరాబాద్, ఫిబ్రవరి 25

స్వర్ణ నియంత్రణ ఉత్తర్వును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు స్వర్ణకారులు పూర్తిగా పని పనిచేశారు.

తరువాత స్వర్ణకారుల అసోసియేషన్ ప్రతినిధి మాట్లాడుతూ ఈ ఉత్తర్వు తమ జీవనోపాధిని పోగొట్టిందని అన్నారు. ఈ ఉత్తర్వును రద్దుచేయాలి లేదా స్వర్ణకారులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి అని ఆయన అన్నారు.

విద్యుత్ కేంద్రాలకు ఒకేరకం బొగ్గు

శ్రీ పంత్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

విద్యుత్‌కేంద్రాలకు ఒకేరకమైన బొగ్గును సరఫరా చేసేందుకు ఆ కేంద్రాలతో కొన్ని బొగ్గుగనులను అనుసంధానం ప్రభుత్వం చాంచిస్తున్నదని నెట్ లోక్‌సభలో జరిగే షన్, విద్యుత్‌మంత్రిశ్రీకె.వి.పంత్ తెలిపారు.

నిర్మిత విద్యుత్ ఉత్పత్తిని పాదింతలేక పోవడానికి తక్కువ రకం బొగ్గును సరఫరా చేయడం కారణం కాదా అని శ్రీ మదుదండవతె ప్రశ్నకు శ్రీ పంత్ సమాధానమిస్తూ భవిష్యత్తులో మనకు లభ్యమయ్యే బొగ్గు రకానికి అనుగుణంగా విద్యుత్ కేంద్రాలను నిర్మించడం జరుగుతుందని చెప్పారు.

విద్యుత్ సరఫరాలో నష్టాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. విద్యుత్ సరఫరా నష్టాలకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించడానికి ఇరిగేషన్, విద్యుత్ మంత్రిత్వశాఖ ఒక కమిటీని నియమించింది.

ఆ కమిటీ నివేదిక త్వరలోనే వస్తుందని ఆశిస్తున్నాం. అప్పుడు ఈ విషయాన్ని విద్యుత్ బోర్డులతో చర్చించడం జరుగుతుంది. విద్యుత్ సరఫరాలో నష్టం సంవత్సరంలో అరకమని, అది 35.46 శాతంఅని శ్రీ పంత్ తెలిపారు.

కేవల్ సింగ్ ఆస్ట్రేలియాపయనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

రేపు కాన్‌బెర్రాలో ప్రారంభం కానున్న భారత ఆస్ట్రేలియాల వార్షిక ద్విపక్ష సంప్రదింపులలో పాల్గొనే భారత ప్రతినిధి బృందానికి విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్ నేడిక్కడ నుండి అయిదురోజు వెళ్ళారు.

సి. ఐ. టి. యు ఆందోళన

హైదరాబాద్, ఫిబ్రవరి 25

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాపిత ఆందోళన జరపాలని సి ఐ టి యు ఆంధ్రప్రదేశ్ శాఖ నిర్ణయించింది.

అభినందించే అవకాశం లేదట

విక్సన్ పత్రికా గోష్ఠి

వాషింగ్టన్, ఫిబ్రవరి 25

తాను నేరం చేసినట్లు రుజువు చేయగలిగితేనే పార్లమెంటు తనను అభినందించగలదనీ, అయితే అలా జరుగుతుందని తాను భావించడంలేదనీ అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నేడు చెప్పారు.

అధ్యక్ష భవన సంబంధాలు జేమ్స్‌టామ్, పెయింట్ కైర్ అభిశంసన అంశంపై ప్రతినిధులసభ జుడీషియరీకమిటీకి అధ్యక్షుని హోదాలో తెలియ జేస్తూరని ఆయన యిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో తెలిపారు.

అధ్యక్షుని అభిశంసించేందుకు ఏదో నేరం చేయవలసిన అవసరం లేదని జుడీషియరీ కమిటీకి చెందిన న్యాయవాదులు గతవారం చెప్పారు.

నవంబరులో జరిగే పార్లమెంటు ఎన్నికలలో తీవ్ర ఓటమి తప్పదని రిపబ్లికన్ పార్టీని బెదిరించినంతమాత్రాన తన పదవికి రాజీనామా చేసేదిలేదని తాను కృతనిశ్చయంతో వున్నట్లు నిక్సన్ చెప్పారు

ప్రజాభిప్రాయసేకరణలో రిపబ్లికన్‌లు పైన డెమాక్రట్లకు కొద్ది మెజారిటీమాత్రమే లభించిందనీ, వాటర్ గేట్ వ్యవహారాల మూలంగానే అలా జరిగిందనీ అన్నారు.

శాంతి స్థాపన కృషిలో నిక్సన్ తాను సాధించిన విజయాలను పేర్కొని, "వెనక్కి వెళ్ళకతప్పని ఎవి ఐంకా ఎంతో మిగిలి వుంటాయి, "నేను ఐక్కడేవుండి, ఇంకా ఎక్కువగా కృషి చేస్తానని" అన్నారు.

అరబ్ నాయకులకు నిక్సన్ బెదరింపు

అమెరికాపై అరబ్బు దేశాలు మూడు ఆంక్షలను కొనసాగించినట్లయితే, పశ్చిమాసియాలో శాంతి స్థాపనకు అమెరికా దౌత్య స్థాయిలోజరిపే కృషి మందగిస్తుందని నిక్సన్ హెచ్చరించాడు.

అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింజర్ పశ్చిమాసియా పర్యటన. ఇజ్రాయిల్ పరిహద్దు. అరబ్బుదేశాలమధ్య శాంతిస్థాపన కృషిలో అభివృద్ధి సాధించేందుకు తొడ్పడ గలదని నిక్సన్ పత్రికాగోష్ఠిలో చెప్పారు.

పాక్ లేఖ అందలేదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

195 మంది యుద్ధనేరస్తుల సమస్యను పరిష్కరించేందుకు పాకిస్తాన్, బంగ్లాదేశ్, భారత విదేశాంగ మంత్రుల సమావేశం ఏర్పాటుచేయాలని సూచిస్తూ పాకిస్తాన్ మండి ఎబానంటిలేఖ అందలేదని విదేశాంగ కార్యాలయంలో తెలియచేశారు.

మూడుదేశాల విదేశాంగమంత్రుల సమావేశం త్వరలో జరుగుతుందని యీ రోజు బాజోరలో శుద్ధో ప్రకటించారు.

మూకుమ్మడిగా సింగరేణి కాలరీస్ సిబ్బంది సెలవు

గోదావరిఖని, ఫిబ్రవరి 26

సింగరేణి కాలరీస్‌లో పనిచేసేసిబ్బందినేడు మూకుమ్మడిగా కాజువల్ లీవు పెట్టారు.

కార్మిక సంఘం సిబ్బందికి కొన్నిటిని ప్రకటించింది.

వీలైనంత త్వరగా శ్రీశైలం ప్రాజెక్టు పూర్తికి కృషి

కర్నూలు, ఫిబ్రవరి 26

శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టులోని మొదటి జనరేటర్ 1977 నాటికి ఉత్పత్తిని ప్రారంభించగలదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు తెలియజేశారు.

కర్నూలుజిల్లా పరిషత్ పక్షాల నుండి శంకి మాట్లాడుతూ వీలైనంత త్వరలో ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయటానికి వీలుగా వీలైనంతవరకు నిధులను కేటాయించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు.

ప్రస్తుతం రాష్ట్రవిద్యుత్ అవసరాలు 750 మెగావాట్లుకాగా. 620 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి అవుతున్నదని అన్నారు. శ్రీశైలం, దిగువ సీలేరు ప్రాజెక్టులు పూర్తి అయినట్లయితే విద్యుత్ కొరత తీరుతుందని అన్నారు.

ఎరువుల పంపిణీకి కార్డుపద్ధతి

పరిశీలనకు పొరుగురాష్ట్రాల్లో అధికారి పర్యటన

విశాఖపట్టణం, ఫిబ్రవరి 26

కార్డు పద్ధతిపై ఎరువుల పంపిణీని పరిశీలించేందుకుగాను, ఆ పద్ధతి అమల్లోఉన్న పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రలకు ఒక అధికారిని రాష్ట్ర ప్రభుత్వం పంపుతుంది.

ఇరవై పంట కాలంలో ఎరువుల పంపిణీలో నూతన విధానాన్ని ప్రవేశ పెట్టడమే జాయింట్ డైరెక్టర్ (పర్చేజ్ అండ్ సేల్స్) నేడు జిల్లా పరిషత్ పక్షాలకు తెలిపారు.

ఈ విషయంలో రకరకాల అభిప్రాయాలు తెలుసుకోవడం జరుగుతుంటున్నదని.

దేశంలో అంతా ఒకేరకమైన ఎరువుల పంపిణీ విధానాన్ని కేంద్రం రూపొందిస్తుందనీ, పంటలవారీగా ఎరువుల మోతాదు ఉండాలనీ ఆయన చెప్పారు.

Raka PENS & BALL PENS
MANUFACTURED BY ASHOK TRADING CO.
35A, BOMBAY TIMBER MARKET
REAY ROAD, BOMBAY-10
REQUIRED STOCKISTS IN EVERRY CITY

ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ - గుంటూరు

నోటిఫికేషన్

1—4—1974 నుండి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్‌నర్స్ లేకుండా "డార్క్ రూం అసిస్టెంట్లు"గా శిక్షణ పొందుటకు దరఖాస్తులు కోరబడుతున్నవి.

విద్యార్హతలు : యస్. యస్. యల్. సి. లేక దానికి సమానమైనది పూ

లేఖలు

క్రమంగా రాని పాలు

మహాశయా!

అకంటి గ్రామానికి జాతేపల్లిగూడెం నుండి రాలా కాలంగా పోస్టల్ ఉపాలు వస్తున్నాయి. కాని ఈ మధ్య కొంతకాలం క్రమపద్ధతిలో రావడం లేదు. కొన్నిసార్లు రోజు అసలు ఉపాలు రావడం లేదు. విచారించగా ఆర్. టి. ఏ బస్సులు ఇతర జిల్లాకు కూడా ఇదే అవస్థ అని, ఉపాలు వేసే సమయానికి బస్సు నడవకపోవడం జరిగిందని తెలుస్తున్నది. ఈ విషయం 'విద్వాన్' పత్రికలో మామూలుగా రిగే బస్సులను సైతం 'స్పెషల్' బస్సు గుర్తించింది తిప్పుతున్నారు అవసరం అనుకుంటే అ సిద్ధపరచడం మంచిది. ఉపాలు ఇంటిలోనికి మన్నారు. తిరిగి అవటినుండి కొత్త పంథాలో వర్తకుల అడ్డాలుంటిలోకి మార్చారు

ఇక యీ ఆఫీసులో గ్రామ్యుయేట్లు కావాలన్నారండి, నాన్ గ్రాడ్యుయేట్లు కానివ్వండి. సమయం 2½ 000 మంది ఉద్యోగాలకోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. వీళ్ళం వీరికి కొన్ని వందల మంది అయినా ఆఫీసుకు వచ్చి పోతూ వుంటారు.

ఎండాకాలంలో ఎండకు, వానాకాలంలో వానలకు, శీతాకాలంలో చలికి వచ్చిపోవు విద్యుద్యోగులకు నిలవ నీడలు వర్షపాతికం. ఇక అడపిల్లల బాధ వర్ణనాతీతం.

ఇక పోతే ఆఫీసులో కూడా ఆఫీసు సిబ్బందికి వరిఆయిన నర్సింగ్, పొత్కర్యాలు లేవు అందువల్ల స్టాఫ్ సక్రమంగా పని చేయడానికి వీలు కలుగుతలేదు.

మరి పై విషయాలలో కార్మికశాఖవారు తగు శ్రద్ధ వహించి, అటు రిక్రూట్లు చేయించు కున్న ఉద్యోగులకు, ఇటు ఆఫీసులోని సిబ్బందికి తగు పొత్కర్యాలు చేయవలసిన అవసరం ఎంతయినా వున్నదని మనవి చేస్తున్నాను. ఏలంటే ఎంప్లాయిమెంటు ఆఫీసులు అమలాపాత వర్తకులో ఒక స్వంత భవనం - అన్ని హంగులతో విజయవాడలో నిర్మించవలసిన అవసరం ఎంతైనా వున్నదని మనవి చేస్తున్నాను.

ఇట్లు
పారిండి శంకరావు (మంథని)
కృష్ణాజిల్లా ఎంప్లాయిమెంటు యూనియన్

పట్టణ ఆస్తులపై పరిమితి బిల్లు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 26

పట్టణ ఆస్తులపై పరిమితి విధించుట నంబంధించిన ముసాయిదా చట్టంపై 19 రాష్ట్రాలు తమ అభిప్రాయాలను తెలియచేశాయని నేడు లోక్‌సభలో గృహ నిర్మాణాల స్టేట్ మంత్రి శ్రీ ఓంమెహతా లిఖితపూర్వకంగా తెలియచేశారు.

ఎంప్లాయిమెంటు ఆఫీసు దుస్థితి

మహాశయా!

విజయవాడ నగరానికి గల ప్రాముఖ్యత దృష్ట్యా జిల్లా ఎంప్లాయిమెంటు ఆఫీసు కక్కడి ఏర్పాటు చేయడం జరగింది. మొట్ట మొదట అతి సమీప 5 సంవత్సరముల క్రితం ఈ ఆఫీసు చాలా పెద్ద భవనంలో వుండేది దానివలన అన్ని సౌకర్యాలు వుండేవి.

తరువాత యిటీవల రిక్రూట్లు చేయించు కున్న నిరుద్యోగుల రద్దీవల్లనయితేనేమి, ఇతర జిల్లాకు కూడా ఇదే అవసరంవల్ల నయితేనేమి, విజయవాడలోనే రీజనల్ ఎంప్లాయిమెంటు ఆఫీసు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. తమవారి ఏమి జరిగిందో తెలియదుగాని ఈ రెండు ఆఫీసులు కలసి ఒకే సిద్ధ భవనం మండి ఒక చిన్న ఇంటిలోనికి మార్చారు. తిరిగి అవటినుండి కొత్త పంథాలో వర్తకుల అడ్డాలుంటిలోకి మార్చారు

ఇక యీ ఆఫీసులో గ్రామ్యుయేట్లు కావాలన్నారండి, నాన్ గ్రాడ్యుయేట్లు కానివ్వండి, అభ్యర్థులు కనీసం 2000 మంది ఉద్యోగాలకోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. వీళ్ళం వీరికి కొన్ని వందల మంది అయినా ఆఫీసుకు వచ్చి పోతూ వుంటారు.

ఎండాకాలంలో ఎండకు, వానాకాలంలో వానలకు, శీతాకాలంలో చలికి వచ్చిపోవు విద్యుద్యోగులకు నిలవ నీడలు వర్షపాతికం. ఇక అడపిల్లల బాధ వర్ణనాతీతం.

ఇక పోతే ఆఫీసులో కూడా ఆఫీసు సిబ్బందికి వరిఆయిన నర్సింగ్, పొత్కర్యాలు లేవు అందువల్ల స్టాఫ్ సక్రమంగా పని చేయడానికి వీలు కలుగుతలేదు.

మరి పై విషయాలలో కార్మికశాఖవారు తగు శ్రద్ధ వహించి, అటు రిక్రూట్లు చేయించు కున్న ఉద్యోగులకు, ఇటు ఆఫీసులోని సిబ్బందికి తగు పొత్కర్యాలు చేయవలసిన అవసరం ఎంతయినా వున్నదని మనవి చేస్తున్నాను. ఏలంటే ఎంప్లాయిమెంటు ఆఫీసులు అమలాపాత వర్తకులో ఒక స్వంత భవనం - అన్ని హంగులతో విజయవాడలో నిర్మించవలసిన అవసరం ఎంతైనా వున్నదని మనవి చేస్తున్నాను.

ఇట్లు,
యం. శివనాగయ్య,
లెక్చరర్, భీమవరం.

విజయవాడ స్టేషన్‌లో దొంగతనాలు

మహాశయా!

విజయవాడ రైలు స్టేషన్‌లో నిరాటంకమైన దొంగతనాలు జరుగుతున్నాయి. ఎవరికి ప్రయాణం చేయాలన్నా దొంగను గుర్తించి పట్టుకోవడం వీలులేకుండా వున్నది. దొంగ వెంట పడితే తప్పించుకో మిగిలి పోయినవి వుంటాయనే నమ్మకంలేదు. నా బ్యాగ్ పోయిన విషయం తెలుసుకునేటప్పటికి రైలు బయలుదేరిపోయినదనే పోలీసు కానిస్టేబుల్స్ ప్రవర్తన ఏ మాత్రం గౌరవప్రదమైనదిగా లేదు.

ఈ దొంగతనాలకు రైల్వేలో పనిచేసే వారు కొందరికి సంబంధమున్నట్లు తెలియు తున్నది. ఇటువంటి నేరాలను అరికట్ట ప్రయాణీకులకు వీడం చేకుండా రేయింబవళ్ళు రైల్వే అధికారులను కోరుతున్నాను.

ఇట్లు,
యం. శివనాగయ్య,
లెక్చరర్, భీమవరం.

ఎంప్లాయిమెంటు ఆఫీసు దుస్థితి

మహాశయా!

విజయవాడ నగరానికి గల ప్రాముఖ్యత దృష్ట్యా జిల్లా ఎంప్లాయిమెంటు ఆఫీసు కక్కడి ఏర్పాటు చేయడం జరగింది. మొట్ట మొదట అతి సమీప 5 సంవత్సరముల క్రితం ఈ ఆఫీసు చాలా పెద్ద భవనంలో వుండేది దానివలన అన్ని సౌకర్యాలు వుండేవి.

తరువాత యిటీవల రిక్రూట్లు చేయించు కున్న నిరుద్యోగుల రద్దీవల్లనయితేనేమి, ఇతర జిల్లాకు కూడా ఇదే అవసరంవల్ల నయితేనేమి, విజయవాడలోనే రీజనల్ ఎంప్లాయిమెంటు ఆఫీసు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. తమవారి ఏమి జరిగిందో తెలియదుగాని ఈ రెండు ఆఫీసులు కలసి ఒకే సిద్ధ భవనం మండి ఒక చిన్న ఇంటిలోనికి మార్చారు. తిరిగి అవటినుండి కొత్త పంథాలో వర్తకుల అడ్డాలుంటిలోకి మార్చారు

ఇక యీ ఆఫీసులో గ్రామ్యుయేట్లు కావాలన్నారండి, నాన్ గ్రాడ్యుయేట్లు కానివ్వండి, అభ్యర్థులు కనీసం 2000 మంది ఉద్యోగాలకోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. వీళ్ళం వీరికి కొన్ని వందల మంది అయినా ఆఫీసుకు వచ్చి పోతూ వుంటారు.

ఎండాకాలంలో ఎండకు, వానాకాలంలో వానలకు, శీతాకాలంలో చలికి వచ్చిపోవు విద్యుద్యోగులకు నిలవ నీడలు వర్షపాతికం. ఇక అడపిల్లల బాధ వర్ణనాతీతం.

ఇక పోతే ఆఫీసులో కూడా ఆఫీసు సిబ్బందికి వరిఆయిన నర్సింగ్, పొత్కర్యాలు లేవు అందువల్ల స్టాఫ్ సక్రమంగా పని చేయడానికి వీలు కలుగుతలేదు.

మరి పై విషయాలలో కార్మికశాఖవారు తగు శ్రద్ధ వహించి, అటు రిక్రూట్లు చేయించు కున్న ఉద్యోగులకు, ఇటు ఆఫీసులోని సిబ్బందికి తగు పొత్కర్యాలు చేయవలసిన అవసరం ఎంతైనా వున్నదని మనవి చేస్తున్నాను. ఏలంటే ఎంప్లాయిమెంటు ఆఫీసులు అమలాపాత వర్తకులో ఒక స్వంత భవనం - అన్ని హంగులతో విజయవాడలో నిర్మించవలసిన అవసరం ఎంతైనా వున్నదని మనవి చేస్తున్నాను.

ఇట్లు
పారిండి శంకరావు (మంథని)
కృష్ణాజిల్లా ఎంప్లాయిమెంటు యూనియన్

రైతు మహాసభలు జయప్రదం చేయండి

ఇబ్రాం, ఫిబ్రవరి 26

ఏప్రిల్ మొదటి వారంలో ఖమ్మంలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ సప్తమ రైతు మహాసభలను జయప్రదం చేసేందుకు విరివిగా విరాళాలిచ్చి రోజువలసిందిగా రైతులు, శ్రేయోభిలాషులను విజ్ఞప్తి గావిస్తూ అభ్యర్థన నందు అధ్యక్షుడు కార్యదర్శులు శ్రీ మహ్మద్‌రజబ్ అలీ, ఎం. ఎల్. ఏ. శ్రీ కర్నాటి కృష్ణయ్యలు సంయుక్త ప్రకటన గావించారు

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటిని చర్చించి ఒక కార్యక్రమాన్ని రూపొందించుకొని రైతు సమస్యలను పరిష్కరించుకొనుటకు యీ మహాసభలు ఎంతగానో దోహదం చేయుచున్నవని యీ మహాసభలో అభిప్రాయపడిన రైతునాయకులు పాల్గొంటారని రాష్ట్రంలోని 21 జిల్లాల నుండి సుమారు వేయిమంది రైతు ప్రతినిధులు పాల్గొంటున్నారని, వారు తమ ప్రకటనలో తెలిపారు.

మహాసభ అఖండరూపాన ప్రత్యేకించి రైతు ప్రదర్శన జరిపేందుకు, అక్షరాలతో బహిరంగసభ జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయనీ, ప్రఖ్యాత కళాకారులతో వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేయబడతాయనీ, పెద్దఎత్తున యీ మహాసభలు ఖమ్మంలో జరుపుటకు జరిపేందుకు అర్థిక సహకారం ఎంతైనా అవసరం. కాబట్టి రైతులు శ్రేయోభిలాషులు రాజకీయాలతో నిమిత్తం లేకుండా ధన, ధాన్య రూపంలో విరాళాలిచ్చి కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి గావించారు

విరాళాలు పంపే చిరునామా యీ దిగువ చిరునామాకు పంపవలసిందిగా వారు కోరారు.

శ్రీ కర్నాటి కృష్ణయ్య
కార్యదర్శి, ఆహ్వానసంఘం.

ఆంధ్రప్రదేశ్ సప్తమ రైతుమహాసభ 'మార్క్సువాదం' ఖమ్మం. పోస్టబాక్స్ 211.

తొలి తీర్పు

ఖమ్మంలో పేద్దపల్లి డాక్టరుగా ప్రసిద్ధి గాంచిన డాక్టర్ గోర్కా వత్సలాదేవి రు. 114, రైతు మహాసభకు తొలి కానుకగా అందించింది. (వి. వి.)

ఎలెక్ట్రానిక్స్ పరిశోధన ప్రయోగశాల

హైదరాబాద్, ఫిబ్రవరి 26

యునెస్కో సహకారంతో నెలకొల్పే ఎలెక్ట్రానిక్స్ పరిశోధన ప్రయోగశాలను వరంగల్లు రీజనల్ ఇంజనీరింగు కాలేజీకి మంజూరుచేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ ప్రయోగశాలలో రోజువారీ వైజ్ఞానిక సోసైటీ యూనియన్, అమెరికా, లండన్, పోలెండ్ తదితర దేశాల శాస్త్రజ్ఞులు వస్తారు.

ఈ సందర్భంగా సోవియట్ శాస్త్రవేత్త యునెస్కో ప్రాజెక్టు సీనియర్ అయిన డా॥ వి. పి. కొక్సుఖిన్, అనహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శ్రీ టి. ఆర్. దాస్ తదితర వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు వరంగల్ ఇంజనీరింగ్ కాలేజ ప్రిన్సిపాల్ తదితరులతో ఈ ప్రయోగశాల ఏర్పాటు గురించి చర్చిస్తున్నారు.

రాష్ట్రంలో నెలకొనుచున్న ఎలెక్ట్రానిక్స్ పరిశ్రమకు అవసరాలకనుగుణంగా పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం ఈ ప్రయోగశాల లక్ష్యం.

శీతాకాలంలో యునెస్కో ఎలెక్ట్రానిక్స్ విభాగంగా అంబులన్స్ ప్రొఫెసర్ వి. జి. స్మశానోవ్ ప్రయోగశాల ఏర్పాటుకు సహాయం చేస్తున్నారు.

'డిగోగార్షియా నుండి అమెరికా వైదొలగాలి'

పశ్చిమబెంగాల్ ప్రదర్శన డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

కలకత్తా, ఫిబ్రవరి 26

డిగోగార్షియా నుండి అమెరికా సైనిక స్థావరాన్ని ఎత్తివేయవలసిందిగాను, హిందూ మహాసముద్రాన్ని శాంతిమండలంగా రూపొందించవలసిందిగాను డిమాండ్ చేస్తూ కలకత్తాలో ఫిబ్రవరి 26 న శేదేశ వ్యాప్త బెంగాల్ శాంతి, సంఘీభావదినం ఇవ్వబడింది. ఆవ్యక్తాన ప్రత్యేకించి ఈరోజంతా జరిగింది

ఈరోజంతటిలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు, కార్మికులు, ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, మహిళలు. పెద్ద యెత్తున పాల్గొన్నారు.

ఈరోజంతా సుబోధ్ మల్లిక్ స్క్వేర్ నుండి బయలుదేరి, అమెరికా సమాచార శాఖ కార్యాలయం వద్దకు వెళ్ళి అక్కడ ప్రదర్శనం వ్యక్తం చేస్తూ పెద్ద ప్రదర్శనలు జరిపారు.

అసియా, ఆఫ్రికాలలో యుద్ధ పీడితులను సృష్టించేందుకై అమెరికా సమాచారవ్యవహారాలు చేస్తున్న కుట్రలను ఖండిస్తూ నినాదాలు పిక్కటిల్లా సూర్యోదయాల్లు వినబడాలి ఇవ్వాలని.

అమెరికా సామ్రాజ్య కార్యాలయంయెదుట జరిగిన బహిరంగ సభలో శాంతి సమితి కార్యదర్శి శ్రీ అమియమజుందార్, శాంతి సంఘ నాయకులు శ్రీ లాయ్ ఇ సన్, కార్యదర్శి ప్రొఫెసర్ తరుణ్‌సన్యాల్, యిరికా పలువురు ప్రముఖులు ప్రసంగించారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దారతదేశం చూపవలసిన అదే దేశాలను సంఘటిత పరచవలసిందిగా ఉపన్యాసకులు విజ్ఞప్తి చేశారు.

నూతనంగా స్వాతంత్ర్యాన్ని పొందు పార్థనయున్న దేశాలకు వ్యతిరేకంగా సమాచారసంస్థలు చేస్తున్న కుట్రలను ప్రతిఘటించేందుకై అన్ని అమ్యదయ, ప్రజాతంత్ర శక్తులు తమ మార్గ ఐక్యతను పటిష్ట పరచడం చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

విజాం వ్యతిరేక పోరాట యోధులకు గుర్తింపు

శ్రీ టంకసాల నరసింహారావు ప్రకటన

హైదరాబాదు, ఫిబ్రవరి 26

నిజాం వ్యతిరేక పోరాటాన్ని దేశ స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా గుర్తించవలసిందిగా ప్రజల స్వాతంత్ర్య పోరాట యోధుడు శ్రీ టంకసాల నరసింహారావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నిజాం నిరంకుశ నరపాలనకు వ్యతిరేకంగా పాలంపల్లికో ఏర్పాటుచేయబడిన రజాకార్ల వ్యతిరేక వాలంటీరు శిక్షణ శిబిరంలో నరసింహారావు శతుండడుగా పని చేశారు.

హైదరాబాదు సంస్థానంలో చేలాగి స్వాతంత్ర్య పోరాటయోధులు తుపాకులకు కూడా ఎదురొడ్డినవిధానాన్ని, కేంద్ర ప్రభుత్వం వారిని స్వాతంత్ర్యయోధులుగా గుర్తించక పోవడం అంటే వారిని అవమానించడమే కాగలదనీ నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు.

కుటుంబం

"ముందుచూపు కొంచె ముంటే మంచిది...."

మీ కుటుంబానికి ఏ విధమైన లోటు రాకుండా అన్ని అవసరాలు తీరుస్తున్నారు మీయ. అలాగే మీ జీవితాంతంవరకు కంటికి రెప్పలాగా మీ కుటుంబాన్ని కాపాడాలని మీ నిర్ణయం. కాని, విధి వైపరీత్యాన్ని ఊహించలేముగదా! దురదృష్టవశాత్తు ఘోరమైనా జరిగిందనుకోండి! అప్పుడు మీ కుటుంబం గతి ఏమిటి? పిల్లల చదువులు, పెళ్ళిళ్ల ఎలాగా? ఏ లోటు రాకుండా చూడడం మీ ధర్మం! ఇందుకు అనువైన మార్గం జీవిత బీమా సంస్థవారి బహు ప్రయోజన పట్టా! దాని వివరాలు ఒక్కసారి తెలుసుకోండి - తప్పకుండా ప్రయోజన ముంటుంది.

జీవిత బీమాదు
ప్రతి మరొకటిలేదు

LIC 4-71

శ్రీ విశ్వత్ ప్రొడక్షన్స్ వారి

పల్లెటూరి బిడ్డ

దర్శకత్వం నిర్మాత - దర్శకుడు
బి. విఠల్ ఆచార్య
కాస్ట్యూమ్ డైరెక్టర్
యస్. డి. లాల్
సంగీతం: కె. వి. మహాదేవన్
కెమెరా: యస్. యస్. లాల్
రచన: బాలిముంత శివరామకృష్ణ

ఆంధ్రా విజయా కంబైన్స్
సమర్పణ: శ్రీ తారకరామ
తొడేటి బలరాం పిక్చర్స్
మైసూర్: నటేశ్ ఫిల్మ్ ఎక్స్ఛేంజ్

VIJAYA

విశాలాంధ్ర పత్రికా సమితి తరపున ప్రచురణ కర్త అండే సుబ్బారావు : డి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : సి. రామలింగారెడ్డి, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 520004, R. No. 1138/57.